

# విభారే

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY


ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి

రి.నెం. 119/2015

ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా

ఉచిత కళ్యాణ మండపం | స్వయం ఉపాధి శిక్షణ | ఉచిత రక్తదానము | ఉచిత న్యాయ సలహాలు | ఉచిత కంప్యూటర్ శిక్షణ

సంప్రదించవలసిన చిరునామా

ఆవుల విజయభాస్కర రెడ్డి

ఆళ్లగడ్డ

9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 03-05-2022 సంపుటి : 03 సంచిక : 228 పేజీలు : 4 వెల : రూ 3-00


## రోడ్లు, తాగునీటిపై సీఎం జగన్ కీలక ఆదేశాలు



తాడేపల్లి: రాష్ట్రంలో గ్రామీణ రోడ్లను తక్షణమే అందుబాటులోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో జరిగిన సమీక్షలో సీఎం కీలకంగా రోడ్లు, తాగునీటి సరఫరాపై చర్చించారు. అవసరమైన రోడ్ల మరమ్మతులతో పాటు కొత్త రోడ్ల నిర్మాణాన్ని చేపట్టాలని ఆయన ఆదేశించారు. చేపట్టే పనులన్నింటిలో నాణ్యత విషయంలో రాజీ పడొద్దని సీఎం సూచించారు. ఇప్పటికే చాలా రోడ్లను నిర్మించామని, మిగిలిన వాటిని కూడా పూర్తి చేస్తామని అధికారులు సీఎంకు తెలిపారు. ఈ నేపథ్యంలో చేపట్టాల్సిన రోడ్లకు వెంటనే శాఖాపరమైన అనుమతులకు సీఎం ఆదేశించారు. టెండర్లు పూర్తి చేసి జూన్ నెలాఖరు లోపు పనులు పూర్తి చేయాలన్నారు. మరో వైపు వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి లేకుండా ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని సీఎం అధికారులను ప్రశ్నించారు. ఎక్కడా ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నామని అధికారులు తెలుపగా నిధులకు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని, తాగునీటి సరఫరా పనులకు కీలక ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. వీటితో పాటు రోడ్ల నిర్మాణానికి సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. నాబార్డ్, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన వంటి పథకాల సహకారం కూడా తీసుకోవాలని ఆయన సూచించారు.?చెరువులను కాలువల ద్వారా అనుసంధానం చేసే దిశగా పనిచేయాలన్న సీఎంతద్వారా రానున్న ఐదేళ్లలో ప్రతిచెరువును కెనాల్స్, ఫీడర్ ఛానెల్స్‌కి లింక్ చేయగలిగితే... నీటిఎద్దడిని నివారించగలుగుతామన్న సీఎంకడప, అనంతపురము లాంటి ప్రాంతాల్లో కాలువల ద్వారా ట్యాంకులను కనెక్ట్ చేయాలిదీనికి సంబంధించిన సమగ్ర ప్రణాళికను రూపొందించాలని ఆదేశించిన సీఎంఆర్బీకేలు, డిజిటల్ లైబ్రరీలు, గ్రామ సచివాలయాలు, విలేజీ క్లినిక్స్‌కు సంబంధించిన భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన సీఎంవీటీపై ప్రత్యేక ధ్యాస పెట్టాలన్న ముఖ్యమంత్రిప్రతిచోటా నవరత్నాలు ఫోటో ఉండేలా చూడాలని ఆదేశంగత ప్రభుత్వ హయాంలోని బిల్లులు మనం చెల్లించాల్సి రావడంతో ఇబ్బందులు వచ్చాయిఅయినా ఇబ్బందులు అధిగమించి ఆ బకాయిలు చెల్లించాంభవనాలను వీలైనంత త్వరగా పూర్తి చేయాలిభవన నిర్మాణ పనులు ఆగకూడదు.. అలాగని పనులు చేస్తున్నవారు నష్టపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలిఉపాధి హామీ పనులుకు సంబంధించి.. బిల్లులు అప్‌లోడ్ తో పాటు చెల్లింపుల్లో కూడా ఆలస్యం కాకూడదు.ఈ మేరకు అవసరమైన ప్రణాళిక ముందుగానే చేసుకోవాలిఅవసరమైతే ఢిల్లీ స్థాయిలో దీనికోసం ప్రత్యేక అధికారిని నియమించాలి.గ్రామ సచివాలయాలు, ఆర్బీకేల సహా మొత్తం నాలుగు రకాల భవనాల నిర్మాణాలు పూర్తి కావాలన్న సీఎంవైఎస్సార్ జలకళ..వైఎస్సార్ జలకళ కింద అర్హులైన రైతులకు బోరు, మోటారు, పైపులు అన్నీ ప్రభుత్వమే ఇస్తుందిఈ పథకం కింద నాణ్యమైన మోటార్లు ఎంపిక చేయాలి175 నియోజవర్గాల్లో ప్రతి నియోజకవర్గంలో రిగ్గు ఉండాలి. దీని గురించి ప్రజలకు అవగాహన కలిగించాలన్న సీఎం నియోజకవర్గానికి ఒక రిగ్గు అందుబాటులోకి తీసుకురావాలన్న ముఖ్యమంత్రిఇప్పటివరకు 13,245 బోర్లు వేశామన్న అధికారులుఒక్కో బోరుకు కనీసం రూ.4.50 లక్షల ఖర్చు చేస్తున్నామన్న సీఎంబోరు డ్రిల్లింగ్ డబ్బులు రైతు అకౌంట్‌కు నేరుగా (డీబీటీ విధానంలో) జమ చేసి.. అతని నుంచి పేమెంట్ అయ్యే విధంగా ఏర్పాటు చేయాలన్న సీఎందీనివల్ల లంచాలు లేని వ్యవస్థను తీసుకురాగలుగుతామన్న సీఎందానికి తగిన విధంగా ఎస్ఓపీలు రూపొందించాలన్న సీఎంఫలితంగా మరింత పారదర్శకత పెరుగుతుందన్న సీఎంఐదు ఎకరాలలోపు అర్హత ఉన్న రైతులకుఅన్ని రకాల సౌకర్యాలతో ఉచిత బోరు5-10 ఎకరాల మధ్యలో ఉన్న రైతులకు కేవలం డ్రిల్లింగ్ మాత్రమే ఉచితంగ్రామీణ ప్రాంతాలలో రోడ్లు..గ్రామీణ ప్రాంతాల్లో కూడా రోడ్లను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలన్న సీఎంరోడ్ల మరమ్మతులకు సంబంధించి ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ ఖర్చు పెట్టలేదుఆర్ అండ్ బీలో ఇప్పటికే పనులు వేగంగా జరుగుతున్నాయిగ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణ పనులకు తక్షణమే పరిపాలనాపరమైన అనుమతులు మంజూరు చేయాలని అధికారులకు ఆదేశంవెంటనే టెండర్లకు వెళ్లాలన్న సీఎంఅనంతరం తక్షణమే పనులు ప్రారంభించాలని ఆదేశంఆర్ అండ్ బి, పంచాయితీరాజ్ రెండింటిలోనూ రోడ్లకు సంబంధించి నాడు-నేడు ఫోటోలు డిస్‌ప్లే చేయాలివే 15-20 తేదీల నాటికల్లా పనులు ప్రారంభం కావాలన్న సీఎంపంచాయతీరాజ్ రోడ్ల మరమ్మతులు, నిర్మాణానికి సంబంధించిన పనులు అత్యధిక ప్రాధాన్యతతో పూర్తి చేయాలన్న సీఎంపాట్ హోల్ ఫ్రీ బీటీ రోడ్ల విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశంగ్రామ, వార్డు సచివాలయంలో నాడు-నేడు పనులకు సంబంధించి విద్య, వైద్య ఆరోగ్యం, రహదారులుపై చేపట్టిన పనులకు సంబంధించి ఫోటోలను డిస్‌ప్లే చేయాలన్న సీఎంరైతు భరోసా కేంద్రాలకు సంబంధించిన ఫోటోలను కూడా డిస్‌ప్లే చేయాలిజలజీవన్ మిషన్ కింద జగనన్న కాలనీల్లో నీటిసరఫరా అత్యధిక ప్రాధాన్యతతో చేపట్టాలన్న సీఎంజలజీవన్ మిషన్‌కు సంబంధించి నాబార్డు, కేంద్రం సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకోవాలి అధికారులకు సీఎం ఆదేశం సాలిడ్ వేస్ట్ మేనేజిమెంట్...గ్రామాల్లో మురుగునీటి కాలువలు నిర్వహణ, చెత్త సేకరణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్న సీఎంగ్రామాలలో రోడ్లమీద మురుగునీరు, చెత్త లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశంసాలిడ్ వేస్ట్ మేనేజిమెంట్ నిర్వహణ కింద చేపడుతున్న పనులన్నీ అక్టోబరు నాటికి 100శాతం పూర్తి కావాలిఅక్టోబరు 2 నాటికి ఏ గ్రామం వెళ్లినా సాలిడ్ వేస్ట్ మేనేజిమెంట్ పక్కాగా ఉండాలి

## ఆ కార్లను ఇక్కడే తయారీ చేస్తే టెస్లాకే బెనిఫిట్

న్యూఢిల్లీ: అమెరికా ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ టెస్లాకు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ ఆఫర్ ఇచ్చారు. ఒకవేళ టెస్లా కంపెనీ ఇండియాలో తన ఎలక్ట్రిక్ వాహనాలను ఉత్పత్తి చేస్తే, అప్పుడు ఆ కంపెనీకి కూడా లాభాలు దక్కుతాయని మంత్రి గడ్కరీ తెలిపారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశంలో పెట్రోల్ వాహనాల కన్నా తక్కువ ధరకే అన్ని రకాల ఎలక్ట్రిక్ వాహనాలను అమ్మే రోజులు దగ్గరలో ఉన్నాయని ఆయన అన్నారు. అగర్ టెస్లా ఇండియా మే ఎలక్ట్రిక్ కార్ మ్యానిఫ్యాక్చర్ కరేగా తో ఉన్కా బీ ఫయిదా హోగా అంటూ ఆయన తెలిపారు.టెస్లా కంపెనీ తమ కార్లను ఇండియాలో ఉత్పత్తి చేస్తే తమకు ఎటువంటి సమస్య లేదని, కానీ ఆ కార్లను చైనా నుంచి మాత్రం ఆ కంపెనీ దిగుమతి చేయరాదు అని మంత్రి గడ్కరీ ఇటీవల ఓ కార్యక్రమంలో పేర్కొన్న విషయం తెలిసిందే. ఇండియాలో టెస్లా ఉత్పత్తికి మస్క్ సిద్ధంగా ఉంటే సమస్యలేదని, ఇండియాకు రావాలని, ఇక్కడ ఉత్పత్తి స్టార్ట్ చేయాలని, ఇండియా పెద్ద మార్కెట్ అని, వాళ్లు ఇండియా నుంచి ఎగుమతి చేయవచ్చు అని మంత్రి గడ్కరీ ఇటీవల పేర్కొన్నారు.




## వ్యాక్సిన్ వేసుకోవాలని ఎవర్నీ ఒత్తిడి చేయవద్దు: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: కోవిడ్ టీకా వేసుకోవాలని ప్రజల్ని ఒత్తిడి చేయవద్దు అని సుప్రీంకోర్టు పేర్కొన్నది. ప్రస్తుతం జరుగుతున్న వ్యాక్సినేషన్ విధానం అసంబద్ధంగా ఉందని అనలేమని సుప్రీం తెలిపింది. కోవిడ్19 వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల కలిగే దుష్పరిణామాలగురించి కేంద్రం డేటాను రిలీజ్ చేయాలని ఇవాళ సుప్రీంకోర్టు పేర్కొన్నది.కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు విధించిన ఆంక్షలను కోర్టు తప్పుపట్టింది. వ్యాక్సిన్ వేసుకోని వారిని పబ్లిక్ ప్రదేశాలకు రానివ్వకపోవడం సరిగా లేదని కోర్టు తెలిపింది. అలాంటి నిర్ణయాలు తీసుకున్న ప్రభుత్వాలు వెంటనే వాటిని ఎత్తివేయాలని ఇవాళ సుప్రీంకోర్టు కోరింది. వ్యాక్సినేషన్ విషయంలో ప్రభుత్వం ఓ విధానాన్ని రూపొందించి, ప్రజా సంక్షేమం కోసం కొన్ని షరతులను అమలు చేయాలని కోర్టు తన తీర్పులో చెప్పింది.



## త్యాగానికి, దాతృత్వానికి రంజాన్ మాసం ప్రతీకగా నిలుస్తోంది: ఏపీ గవర్నర్



విజయవాడ: మే 3వ (మంగళవారం) తేదీ రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగానికి, దాతృత్వానికి రంజాన్ మాసం ప్రతీకగా నిలుస్తోందన్నారు. ప్రతీ ముస్లిం దేవునికి అత్యంత సన్నిహితంగా రంజాన్ మాసంలో చేరుకుంటారని, ముస్లింలు ఖురాన్ పవిత్ర వాఖ్యాలను ఆచరించడం ద్వారా సమాజంలో మంచిని కూడా కోరుకుంటారన్నారు. విశ్వాసాలు, పవిత్రత, గౌరవం.. ఈ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు ఆచరించే నియమాలు.. రంజాన్ పండుగను కోవిడ్ నియమ నిబంధనలను అనుసరిస్తూ నిర్వహించుకోవాలని గవర్నర్ భిశ్వభూషణ్ పిలుపిచ్చారు.

## జగన్ పాలనతో ఏపీ నరకాంధ్రప్రదేశ్‌గా మారిపోయింది: చంద్రబాబు



అమరావతి: జగన్ పాలనతో ఏపీ నరకాంధ్రప్రదేశ్‌గా మారిపోయిందని తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. సోమవారం పార్టీ ముఖ్యనేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కీలక అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ... అత్యాచారాలు, దాడులు, రైతు ఆత్మహత్యలు, వలసలతో రాష్ట్రం తల్లడిల్లుతోందన్నారు. ఒక్క ఏప్రిల్‌లోనే 31 అత్యాచార, దాడుల ఘటనలు జరిగాయన్నారు. గత నెలలో 26 మంది రైతుల ఆత్మహత్యలు చేసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్రానికి పరిశ్రమలు రాక... ఉపాధి లేక యువత ఇతర రాష్ట్రాలకు వలసలు పడుతున్నారని చెప్పారు. మహిళలపై దాడులు, రైతు ఆత్మహత్యలపై పోరాటాలకు పార్టీ కమిటీలు వేసినట్లు తెలిపారు.వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిపోయిందని చెప్పారు. దాచేపల్లిలో టీడీపీ నేత కానిశెట్టి నాగులు ఇంటిపై వైసీపీ నేతల దాడిని ఖండించారు. శ్రీ సత్యసాయి జిల్లాలో తల్లికి పింఛన్ ఇవ్వలేదని ప్రశ్నించిన కుమారుడిపై దాడి చేయడం హేయమని అన్నారు. ఈ దాడిని ఖండించారు. శ్రీకాళహస్తిలో నామినేషన్‌కు వెళ్తున్న టీడీపీ నేత చలపతినాయుడుపై దాడికి పాల్పడటం దారుణమని చంద్రబాబు పేర్కొన్నారు.

## ఏపీలో మహిళలకు రక్షణ లేదు: లోకేష్



కర్నూలు: జగన్ ప్రభుత్వంపై టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సోమవారం ఆయన కర్నూలులో పర్యటించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ రాజవర్ధన్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. రాజవర్ధన్‌రెడ్డి మృతి బాధాకరమని, ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏపీలో మహిళలకు రక్షణ లేదని, 800 మంది మహిళలపై అఘాయిత్యాలు జరిగితే చర్యలు లేవని మండిపడ్డారు. సీఎం జగన్ కనీసం బాధితులను పరామర్శించలేదని విమర్శించారు. డాక్టర్ సుధాకర్ లాంటి ఘటనలు అనేకం జరిగాయని, వీటికి జగన్‌రెడ్డి ఏం సమాధానం చెబుతారని లోకేష్ ప్రశ్నించారు.

## 8న ఉమ్మడి కర్నూలు జిల్లాలో పవన్ కల్యాణ్ పర్యటన



కర్నూలు: ఈనెల 8న ఉమ్మడి కర్నూలు జిల్లాలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ పర్యటించనున్నారు. రైతుభరోసా యాత్రలో భాగంగా శిరివెళ్లలో జనసేనాని సభను ఏర్పాటు చేయనున్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను పవన్ పరామర్శించనున్నారు. సభకు ఏర్పాట్లు జనసేన పార్టీ కార్యకర్తలు ఏర్పాట్లు చేస్తున్నారు.

## తిరుమల ఘాట్ రోడ్ల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి: టీటీడీ ఈఓ సమీక్ష

తిరుమల : ప్రకృతి వైపరీత్యాల నుంచి తిరుమల ఘాట్ రోడ్లను పరిరక్షించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని టీటీడీ ఈఓ డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి సూచించారు. మాతా అమృత విశ్వవిద్యాలయం స్ట్రాటజిక్ ఇన్షియేటివ్స్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ నిపుణులు వీలైనంత త్వరగా తిరుమల ఘాట్ రోడ్లపై సమగ్ర నివేదిక అందించాలన్నారు. తిరుమలలో సంభవించే ప్రకృతి విపత్తులను ముందే పసిగట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అమృత విశ్వవిద్యాలయం నిపుణులను కోరారు. అదేవిధంగా విపత్కర పరిస్థితులను ముందస్తుగా ఎదుర్కొనేందుకు యంత్రాంగం ఏర్పాటు చేయాలన్నారు. టీటీడీ పరిపాలనా భవనంలోని తన ఛాంబర్‌లో ఆయన అమృత విశ్వవిద్యాలయం నిపుణులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాతా అమృత విశ్వవిద్యాలయం నిపుణులు ప్రొఫెసర్ మనీషా, ప్రొఫెసర్ సుదేష్ విద్వాన్ మాట్లాడుతూ.. తిరుమల వెళ్లే ఘాట్ రోడ్లలో ఎక్కడెక్కడ మట్టి మెత్తగా, గట్టిగా ఉన్నది అనే విషయాలు తొలుత గుర్తించాల్సిన అవసరం ఉన్నదన్నారు. వర్షాలు సంభవించినప్పుడు వర్షపు నీరు వెళ్లేలా కల్వర్టులు ఏర్పాటుచేసి డ్రైనేజ్ సిస్టం మరింత మెరుగు పర్చాలని సూచించారు. తిరుమలకు వెళ్లే రెండో ఘాట్ రోడ్డు వాలుగా ఉన్నదని, వరదల వల్ల ఇబ్బందులు తలెత్తినప్పుడు లింక్ రోడ్డును ఏ విధంగా ఉపయోగించుకోవచ్చనే విషయాన్ని వారు వివరించారు. ఈ సమీక్షలో అదనపు ఈఓ ఏవీ ధర్మారెడ్డి, జేఈఓ వీరబ్రహ్మం, సీఈ నాగేశ్వర రావు, ఎస్ఈ-2 జగదీశ్వర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.గో ఆధారిత వ్యవసాయం, పంచగవ్య ఉత్పత్తుల తయారీ తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఇందులో యువ రైతులు పాల్గొనేలా ప్రోత్సహిస్తామని టీటీడీ ఈవో డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి తెలిపారు.

# సంపాదకీయం

మంగళవారం 03-05-2022

## ఒక్కటవుతున్న బీజేపీయేతర రాష్ట్రాలు

కేంద్ర ప్రభుత్వంపై నాన్ బీజేపీ రాష్ట్రాల ప్రభుత్వాల ఆగ్రహం రోజురోజుకూ పెరుగుతున్నది. ఒక్కో రాష్ట్రం ఒక్కో అంశంపై కేంద్ర ప్రభుత్వాన్ని తప్పుపడుతున్నాయి. పెట్రోలు, డీజిల్ ధరలపై రాష్ట్రాలు విధిస్తున్న వ్యాట్‌ను తగ్గించుకోవాలంటూ ఇటీవల ప్రధాని చేసిన సూచనను పలు రాష్ట్రాలు తప్పుపట్టాయి. ఇప్పటికే గవర్నర్ల వ్యవస్థ, సెస్‌ల వసూళ్లు, ఆర్థిక సంఘం సిఫార్సు మేరకు రాష్ట్రాలకు నిధుల వాటా అందకపోవడం, జీఎస్టీ నష్టపరిహారం గడువును పొడిగించడం, రాష్ట్రాల హక్కులను హరించే విధానాలను ఖండించడం.. ఇలా అనేక విషయాల్లో నాన్ బీజేపీ రాష్ట్రాల అభిప్రాయం ఒక్కటే. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఉమ్మడి సమస్యలపై ఈ రాష్ట్రాలన్నీ ఒకే తాటిపైకే వస్తున్నాయి.రాష్ట్రాల హక్కుల విషయంలో, గవర్నర్ వ్యవస్థ దుర్వినియోగంలో సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలే నాన్ బీజేపీ రాష్ట్రాల సీఎంల నుంచీ వ్యక్తమవుతున్నాయి. యూనివర్సిటీలకు వీసీలను నియమించుకునే అధికారం ఆయా రాష్ట్రాలకే ఉండాలంటూ ఇటీవల తమిళనాడు అసెంబ్లీ తీర్మానం చేసింది. ఆ రాష్ట్ర సీఎం ఈ విషయాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ఇక శ్రీలంకలోని తమిళులను ఆదుకోడానికి తమిళనాడు నుంచి ఆహారం, మందులను పంపడానికి అనుమతి ఇవ్వాలని కోరారు. నెల రోజులు దాటినా ప్రధాని స్పందించకపోవడంపైనా ఆ రాష్ట్రం ఆగ్రహంతో ఉన్నది. తాజాగా పెట్రోలు, డీజిల్ ధరలు పెరిగినందున సామాన్యులకు ఉపశమనం కలిగేలా వ్యాట్ తగ్గించుకోవాలంటూ కొన్ని రాష్ట్రాల పేర్లను ప్రధాని ప్రస్తావించడంతో ఆయా రాష్ట్రాలల్లో అసంతృప్తి మరింత పెరిగింది.కేంద్ర చమురు మంత్రి హర్‌దీప్ సింగ్ పూరి చేసిన ఇటీవల కామెంట్స్ అగ్నికి ఆజ్యం పోసినట్లయింది. పెట్రోల్, డీజిల్ ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా వాటిని జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని కేంద్రం ప్రతిపాదించిందని అందుకు రాష్ట్రాలు సుముఖంగా లేవని వ్యాఖ్యానించారు. జీఎస్టీ పరిధిలోకి వీటిని తీసుకెళ్లడాన్ని దాదాపు అన్ని రాష్ట్రాలూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. గడిచిన రెండు సమావేశాల్లోనూ దీన్నే స్పష్టం చేశారు. ఆ కారణంగానే జీఎస్టీ కౌన్సిల్ దీనిపై నిర్ణయాన్ని తీసుకోలేకపోయింది. ప్రధాని వ్యాఖ్యలు చేసిన మరుసటిరోజునే కేంద్ర మంత్రి ఈ వ్యాఖ్యలు చేయడంతో రాష్ట్రాలు ఫైర్ అవుతున్నాయి. త్వరలో జరగనున్న జీఎస్టీ సమావేశంలో దీనిపై ఘాటుగానే చర్చ జరిగేందుకు ఆస్కారం ఇచ్చినట్టయింది. 15వ ఆర్థిక సంఘం సిఫారసుల ప్రకారం పన్నుల వాటాలో రాష్ట్రాలకు 41% డివొల్యూషన్ ఇవ్వాలి. కానీ అది 30% కూడా దాటడం లేదని పలు రాష్ట్రాల నుంచి విమర్శలు వస్తున్నాయి. జీఎస్టీ బకాయిలను కేంద్రం సకాలంలో విడుదల చేయడంలేదని ఆరోపిస్తున్నాయి. 2017 జూలైలో రూపొందిన ఈ చట్టం ప్రకారం విధించిన ఐదేళ్ల గడువు జూన్ చివరితో ముగుస్తున్నది. దీనిని మరికొంత కాలం పొడిగించాలని కోరుతున్నా కేంద్రం నుంచి స్పందన రాలేదు. రాష్ట్రాలకు పెట్రోలు, డీజిల్, మద్యం అమ్మకాల ద్వారా సమకూరే ఆదాయ వనరులపై ఆధారపడి వాటిని సంక్షేమ పథకాలకు ఖర్చు పెడుతున్నాయి. ఇప్పుడు పెట్రోలు, డీజిల్‌నూ జీఎస్టీ పరిధిలోకి తీసుకెళ్తే రాష్ట్రాలకు ఇక ఏం మిగలదని ఆ ప్రతిపాదనను రాష్ట్రాలు తిరస్కరిస్తున్నాయి.వేసవి అవసరాలకు తగినట్టుగా బొగ్గు సరఫరాను రాష్ట్రాలకు సకాలంలో సరైన పరిమాణంలో ఇవ్వకపోవడమంటే కేంద్ర ప్రభుత్వానికి ముందుచూపు లేకపోవడమేనన్న విమర్శలూ ఉన్నాయి. రాష్ట్రాల హక్కులను కాలరాయడం, గవర్నర్ వ్యవస్థ ద్వారా రాష్ట్రాల పరిపాలనలో జోక్యం చేసుకోవడం, కేంద్ర దర్యాప్తు సంస్థలను నాన్ బీజేపీ రాష్ట్రాలపైకి ఉసిగొల్పుతున్నదంటూ కేంద్రంపై చాలా కాలంగా విమర్శలు వస్తున్నాయి. అన్ని రాష్ట్రాలకూ కేంద్రం నుంచి ఇలా ఉమ్మడి సమస్య ఎదురవుతుండటంతో వాటిని ఎదుర్కొనేందుకు రాష్ట్రాలు ఒక్కటవుతున్నాయి. ఫలితంగా దేశంలో బీజేపీ, నాన్ బీజేపీ విభజన ఏర్పడింది. సహకార సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలుగుతూ ఉన్నదని రాష్ట్రాలు ఆందోళన చేస్తున్న సమయంలో కేంద్ర మంత్రులు, ప్రధాని చేస్తున్న వ్యాఖ్యలు పుండుపై కారం చల్లినట్టుగా మారాయి. కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన రోజున తెలంగాణ సీఎం కేసీఆర్ ఘాటు వ్యాఖ్యలతో మొదలైన వ్యవహారం క్రమంగా కేరళ, తమిళనాడు, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలకు వ్యాపించింది. సీఎంలు, హైకోర్టుల సీజేల సదస్సుకు తమిళనాడు, తెలంగాణ సీఎంలు గైర్హాజరయ్యారు. కరోనా పరిస్థితిపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సుకూ పలువురు సీఎంలు హాజరుకాలేదు. కేంద్రంపై ఉన్న ఆగ్రహం ఇలాంటి అంశాల్లో స్పష్టమవుతున్నది. రానున్న కాలంలో కేంద్రం వర్సెస్ నాన్ బీజేపీ రాష్ట్రాల అంశంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# పట్టుచీరల కాణాచికి మంచి రోజులు

అనంతపురం, మే 2 ధర్మవరం... పేరు చెబితే వెంటనే గుర్తొచ్చేది పట్టుచీర. రక్షా బంధన్ చీర, కట్టుకుంటే సంగీతం వినిపించే మ్యూజికల్ చీర, పూల వాసన గుబాళించే సంపంగి చీర, వాతావరణాన్ని బట్టి రంగు మారే చీర, భారతీయ కళలు, సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడే చీరలు.. ఇక్కడి నేతన్నల నైపుణ్యానికి నిదర్శనం. 120 ఏళ్ల చరిత్ర కలిగిన ధర్మవరం చీరకు ప్రభుత్వం భౌగోళిక గుర్తింపు కూడా ఇచ్చింది. నూతన జిల్లా శ్రీసత్యసాయి మకుటంలో ధర్మవరం పట్టుచీర మణిలా మెరుస్తోంది. రానున్న రోజుల్లో మరింత ప్రకాశించనుంది. జిల్లాకు ధర్మవరం పట్టుచీర కీర్తికిరీటంలా నిలుస్తోంది. రాష్ట్రంలో 28 వేల మగ్గాలు ఉన్న ఏకైక ప్రాంతం ధర్మవరం. ఇక్కడి నేతన్నలు దేశంలోని ఇతర రాష్ట్రాలకే కాక, విదేశాలకు సైతం పట్టుచీరలను ఎగుమతి చేస్తూ అగ్రస్థానంలో నిలుస్తున్నారు. ఇక్కడి మార్కెట్‌లో సగటున వారానికి రూ.100 కోట్ల దాకా పట్టుచీరల బిజినెస్ జరుగుతోంది. ధర్మవరం నేతన్నల పనితనాన్ని గుర్తించి భారత ప్రభుత్వం ధర్మవరం పట్టుచీరకు భౌగోళిక గుర్తింపు ను ఇచ్చింది.శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా ధర్మవరం, పుట్టపర్తి, కొత్తచెరువు, గోరంట్ల, బుక్కపట్నం, సోమందేపల్లి, పెనుకొండ, హిందూపురం, చిలమత్తూరు మండలాల్లో 28 వేల దాకా చేనేత మగ్గాలున్నాయి. ఒక్క ధర్మవరం పట్టణంలోనే 20 వేల మగ్గాలున్నాయి. చేనేత మగ్గాలతో పాటు పట్టుచీరల తయారీలో 18 దాకా అనుబంధ రంగాలు ఉంటాయి. రంగుల అద్దకం, డోలు చుట్టడం, పాలిషింగ్, పురిమిషన్, బోట్లు చుట్టడం, రేషం చుట్టడం, అచ్చులు అతకడం తదితర వాటిలో ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మంది దాకా ఉపాధి పొందుతున్నారు.మారుతున్న ఫ్యాషన్ ప్రపంచానికి దీటుగా ఇక్కడి డిజైనర్లు ఎప్పటికప్పుడు కొత్త డిజైన్లు రూపొందిస్తున్నారు. వందమంది దాకా పట్టుచీరల డిజైనర్లు చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. వివాహ శుభకార్యాల దగ్గర నుంచి సినీ మోడళ్లు, సెలబ్రిటీలు ధరించే చీరల కోసం ఇక్కడి డిజైనర్లు వినూత్న డిజైన్లతో ఆకట్టుకుంటున్నారు. ధర్మవరం పట్టుచీర జరీ, మోడల్, డిజైన్‌బట్టి రూ.5 వేల నుంచి రూ.10 లక్షల వరకు ఉంటుంది.ధర్మవరం నేతన్న ప్రతిభను గుర్తించిన ప్రభుత్వం 2014లో ధర్మవరం పట్టుచీరలు, పావుడాలకు భౌగోళిక గుర్తింపు (జియోగ్రాఫికల్ ఇండికేషన్) ఇచ్చింది. దీని ద్వారా ధర్మవరం పట్టుచీర డిజైన్‌లు ఎక్కడా తయారు చేయకూడదు. ఒక వేళ ఇతర ప్రాంతాల్లో ధర్మవరం నేతన్నల డిజైన్‌లు నేస్తే చర్యలు తీసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది.ధర్మవరంలో తయారైన పట్టుచీరలు ప్రధానంగా కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, న్యూఢిల్లీ, కేరళ రాష్ట్రాలతో పాటు అమెరికా, సౌదీ అరేబియా, న్యూజిల్యాండ్ తదితర దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. ధర్మవరంలో 1,800 దాకా సిల్?కషాపులుండగా.. వీటి ద్వారా పట్టుచీరలను కొనుగోలు చేయడం, ఆపై షోరూంలకు హోల్‌సేల్‌గా ఎగుమతి అవుతాయి. ధర్మవరం నేసేపేటలోని పట్టుచీరల మార్కెట్‌లో వారానికి సగటున రూ.100 కోట్ల దాకా టర్నోవర్ జరుగుతోంది. ఇంతటి ప్రాధాన్యత ఉన్న ధర్మవరం పట్టణాన్ని, చేనేత రంగాన్ని మరింత అభివృద్ధి చేసి శ్రీసత్యసాయి జిల్లాకు వన్నె తేవాలని నేతన్నలు కోరుతున్నారు.శ్రీసత్యసాయి జిల్లా ఏర్పాటుతో ధర్మవరం చేనేతలకు మంచిరోజులు వచ్చాయి. పుట్టపర్తి ఎయిర్‌పోర్టును అభివృద్ధి చేసి వివిధ రాష్ట్రాల నుంచి విమానాల రాక పోకలకు అనుమతినిస్తే వ్యాపారులు ఎక్కువ మంది ధర్మవరం వచ్చే అవకాశం ఉంటుంది.

# ఊరంతా వ్యాపారులే

ఏలూరు, మే 2 ఊరగాయలనే నమ్ముకుని ఊరంతా బతుకుతోందంటే నమ్ముతారా. నమ్మకం కలగకపోతే ఓసారి ఆ గ్రామానికి వెళ్లాల్సిందే.పనులు దొరక్క నానా ఇబ్బందులుపడుతున్నసమయంలో బతుకుదెరువు కోసం ఓ కుటుంబం చేపట్టిన ఊరగాయల తయారీయే ఇప్పుడు ఆ ఊరికి ఉపాధి కల్పిస్తోంది. అక్కడి వారందరినీదర్జాగా బతికిస్తోంది. సీజన్‌తో సంబంధం లేకుండా అన్ని సీజన్లలోనూ రకరకాల ఊరగాయలు తయారు చేయడం ఆ ఊరి ప్రత్యేకత. అక్కడ తయారయ్యే పచ్చళ్లకు లేబుల్ లేకపోయినా.. బ్రాండ్ మాత్రం ఉంది. ఆ ఊరి పేరు ఉసులుమర్రు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుంచి ఇటీవల తూర్పు గోదావరి జిల్లాలో కలిసిన పెరవలి మండలంలోని గ్రామమది. ఊరగాయల ఊరుగా ఉసులుమర్రు పేరొందింది. గ్రామ జనాభా 2,500 కాగా.. వారిలో 1,600 మంది పచ్చళ్ల తయారీ, విక్రయాలలో నిమగ్నమవుతుంటారు. ఏడాది పొడవునా ఏదో రకం ఊరగాయ తయారు చేస్తూ నిత్యం కోలాహలంగా ఉంటుంది. చిన్నాపెద్ద.. ఆడ మగా అనే తేడా లేకుండా అందరూ ఈ పనిలో నిమగ్నమై ఉంటారు. మగవాళ్లు దూరప్రాంతాలకు వెళ్లి ఊరగాయల వ్యాపారాలు చేస్తుంటే.. మహిళలు ఇంటి వద్ద పిల్లలను చూసుకుంటూ ఊరగాయలు తయారు చేస్తుంటారు. సీజన్ల వారీగా ఆవకాయ, మాగాయ, టమాటా, ఉసిరి, అల్లం, గోంగూర, కాలీఫ్లవర్, పండుమిరప, నిమ్మ, దబ్బ, కాకర వంటి నిల్వ పచ్చళ్లు చేసి ఏడాది పొడవునా అమ్మకాలు కొనసాగిస్తున్నారు. కేవలం ఈ ఒక్క గ్రామం నుంచే సుమారు 300 మంది వ్యాపారులు పుట్టుకురాగా.. ఏటా 200 టన్నులకు పైగా ఊరగాయల ఉత్పత్తి అమ్మకాలు జరుగుతున్నాయి. కిలో ఊరగాయ రూ.200?రూ.250కి విక్రయిస్తున్నారు.ఉసులుమర్రు పూర్తిగా వ్యవసాయంపైనే ఆధారపడిన గ్రామం. ఇక్కడ కేవలం వరి మాత్రమే పండిస్తారు. అందువల్ల ఏటా జూన్, జూలై, డిసెంబర్, జనవరి నెలల్లో మాత్రమే వ్యవసాయ పనులుంటాయి. ఈ పరిస్థితుల్లో గ్రామస్తులకు బతుకుదెరువు కష్టంగా మారింది. ఈ పరిస్థితుల్లో సుమారు 40 ఏళ్ల క్రితం గ్రామానికి చెందిన పిల్లా శ్రీరామమూర్తి కుటుంబం ఊరగాయలు తయారు చేసి ఊరూరా వెళ్లి విక్రయించడం ప్రారంభించారు. కష్టానికి తగిన ప్రతిఫలం దక్కడంతో ఆయనే మరికొందరికి ఉపాధి కల్పిస్తూ వచ్చారు. అలా మొదలైన ఆ ఊరి ఊరగాయల ప్రస్థానం ఇప్పుడు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతోపాటు ఒడిశా, అస్సాం, బెంగాల్ రాష్ట్రాల వరకు విస్తరించింది. ఊరగాయల తయారీతో గ్రామస్తులందరికీ ఇప్పుడు నిత్యం పని దొరుకుతోంది. మహిళలకు రోజుకు రూ.300, పురుషులకు రూ.400 చొప్పున కనీస కూలి లభిస్తోంది. ఈ వ్యాపారంలో తాము ఎన్ని ఆటుపోట్లు, కష్టనష్టాలు ఎదుర్కొన్నా కేవలం తామిచ్చే నాణ్యత మాత్రమే తమను నిలబెట్టిందని గ్రామస్తులు సగర్వంగా చెబుతుంటారు. ఇక్కడి వ్యాపారులు తెలంగాణలోని బోధన్, హైదరాబాద్, ఖమ్మం తదితర ప్రాంతాలతోపాటు మన రాష్ట్రంలోని నెల్లూరు, గుంటూరు, విజయవాడ, తిరుపతి, ఒంగోలు, విశాఖ, ఒడిశా, అస్సాం, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాలకు వెళుతుంటారు. అక్కడి హోటళ్లు, పికిల్స్ షాపులకు విక్రయిస్తుంటారు. వ్యాపారులంతా ఏడాదిలో 10 నెలలపాటు ఇతర ప్రాంతాల్లోనే ఉంటారు. కొందరు భార్యాబిడ్డలను వెంట తీసుకుని వెళతారు. మరికొందరు మాత్రం భార్యాబిడ్డలను గ్రామంలోనే ఉంచి సరుకు తయారు చేయించుకుంటారు.

# సైన్స్ పరిజ్ఞానంతో ఏకంగా మంత్రులు, ఎమ్మెల్యేలకే కుచ్చుటోపీ



### అక్రమంగా కూడబెట్టిన డబ్బుతో తన ప్రియురాలికి ఓ భవంతిని కట్టించిన వైనం

విశాఖపట్టణం మే 2 తాను చదివిన కంప్యూటర్ సైన్స్ పరిజ్ఞానంతో ఏకంగా ఎమ్మెల్యేలకే కుచ్చుటోపీ పెట్టాడో యువకుడు. ముఖ్యమంత్రి పేరును వాడుకుంటూ ఎమ్మెల్యేల నుంచి పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడ్డాడు. అక్రమంగా కూడబెట్టిన డబ్బుతో తన ప్రియురాలికి ఓ భవంతిని కట్టించి ఇచ్చాడు. గత కొన్నేండ్లుగా మోసాలకు పాల్పడుతున్న విశాఖ యువకుడు ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. వివరాల్లోకెళితే..విశాఖపట్నంలోని గాజువాక శ్రీనగర్‌కు చెందిన విష్ణుమూర్తి అలియాస్ సాగర్ అనే యువకుడు బీటెక్ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ పూర్తి చేశాడు. తక్కువ టైమ్‌లో ఎక్కువ మొత్తంలో డబ్బు సంపాదించాలనే కలలు గన్నాడు. ఎమ్మెల్యేలను టార్గెట్ చేస్తే పెద్దమొత్తంలో రాబట్టొచ్చని ఆలోచించాడు. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్ కార్యాలయం నుంచి మాట్లాడుతున్నానంటూ ఎమ్మెల్యే సందీప్ యాదవ్‌కు ఫోన్ చేసి పరిచయమైన విష్ణుమూర్తి.. అర్జంట్‌గా రూ.20 లక్షలు కావాలని కోరాడు. పలు మార్లు ఫోన్ చేస్తూ డబ్బు ఇవ్వాలంటూ ఒత్తిడి చేయసాగాడు. దీంతో అనుమానం వచ్చిన ఆ ఎమ్మెల్యే సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. రంగంలోకి దిగిన బివాడీ ఇన్‌స్పెక్టర్ జితేంద్రసింగ్ నేతృత్వంలోని సిబ్బంది.. నిందితుడి ఫోన్ లొకేషన్ ఆధారంగా ఎక్కడ ఉన్నది గుర్తించి పట్టుకున్నారు. అనంతరం ట్రాన్సిట్ వారంట్‌పై రాజస్థాన్‌కు తరలించారు.ఇలాఉండగా, ఇప్పటికే సీఎంఓ నుంచి మాట్లాడుతున్నానంటూ చెప్పి పలువురు ఎమ్మెల్యేలను బ్లాక్‌మెయిల్ చేసి దాదాపు రూ.2 కోట్లు విష్ణుమూర్తి వసూలు చేసినట్లు తెలుస్తున్నది. కాగా, ఈ మొత్తం నుంచి తన ప్రియురాలి కోసం గాజువాకలో రూ.80 లక్షలతో ఇల్లు కొనుగోలు చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. విష్ణుమూర్తిపై ఆంధ్రప్రదేశ్‌లోని పలు పోలీస్ స్టేషన్లలో నాలుగు కేసులు ఉన్నాయని పోలీసులు తెలిపారు. మూడేండ్ల క్రితం కూడా ఏపీకి చెందిన ఇద్దరు మంత్రులు, ముగ్గురు ఎమ్మెల్యేల నుంచి రూ.2 కోట్ల వరకు వసూలు చేసినట్లు ఫిర్యాదులు ఉన్నాయి.

# రేపల్లె ఘటన.. సభ్య సమాజానికి సిగ్గు చేటు: తులసీ రెడ్డి



అమరావతి: వైసీపీ పాలనలో రాష్ట్రం రేప్‌ల ఆంధ్రప్రదేశ్, నేరాంధ్రప్రదేశ్‌గా తయారైందని ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తులసీ రెడ్డి విమర్శించారు. సోమవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ రేపల్లె రైల్వేస్టేషన్‌లో భర్త కళ్లెదుటే ఓ మహిళపై ముగ్గురు కామాంధులు ఆత్యాచారం చేయడం సభ్య సమాజానికి సిగ్గు చేటన్నారు. నిందితులు తాగిన మైకంలో ఉన్నట్లు తెలుస్తోందని, నేరాలు జరిగిన అనేక సందర్భాలలో నేరస్థులు మద్యం సేవించడం, గంజాయి తదితర మత్తు పదార్థాల ప్రభావంలో ఉన్నట్లు తెలుస్తోందన్నారు. ఇప్పటికైనా వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని, మత్తు పదార్థాలను అరికట్టాలని తులసీ రెడ్డి డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం లీకుల ప్రభుత్వంగా తయారైందని ఎద్దేవా చేశారు. పదోతరగతి తెలుగు, హిందీ, ఇంగ్లీషు ప్రశ్న పత్రాలు లీకయ్యాయని.. గతంలో ఒక్క ప్రశ్నపత్రం లీకు అయినందుకే నాటి విద్యాశాఖ మంత్రి స్వర్గీయ ముద్దు కృష్ణమనాయుడు మంత్రి పదవికి రాజీనామా చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వానికి నైతిక విలువలు ఉంటే, ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి వెంటనే పదవులకు రాజీనామా చేయాలని తులసీ రెడ్డి డిమాండ్ చేశారు.

# నేరాలకు ఫుల్ స్టాప్ ఎప్పుడు

విజయవాడ, మే 2,ఏపీలో రోజూ నాలుగుద్దై అత్యాచార కేసులు వెలుగులోకి వస్తున్నాయి. హత్యలూ తగ్గడం లేదు. దాడుల సంగతి చెప్పాల్సిన పని లేదు. అన్నింటికీ వీడియో సాక్ష్యాలు లభ్యమవుతున్నాయి. నేరస్తులు పేట్రేగిపోతున్నారు. ఎవరికీ భయం ఉండటం లేదు. పోలీసులు నిందితుల్ని అరెస్ట్ చేస్తున్నారో కాపాడుతున్నారో తెలియని పరిస్థితి . మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయనిరచ్చ జరుగుతూ ఉండగానే సంచలనాత్మక గ్యాంగ్ రేప్ కేసులు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. కుప్పం నుంచి సిక్కోలు వరూక బయటపడుతూనే ఉన్నాయి. తాజాగా విజయనగరంలో ఓ యువతిని దారుణంగా హత్య చేసి పెట్రోల్ పోసి కాల్చేశారు.. రేపల్లే రైల్వే స్టేషన్‌లో వలస కూలీని అచ్చంగా సినిమాల్లో చూపించినట్లుగా గ్యాంగ రేప్‌కు పాల్పడ్డారు. కేసును ఛేదించడం? నేరస్తుల్ని పట్టుకోవడం సంగతి తర్వాత అసలు నేరం చేసేవాళ్లకు.. ఏమీ కాదనే భరోసా? ఏమవుతుందిలే ధీమా పెరిగిపోయిందని ఈ సంఘటనలు నిరూపిస్తున్నాయి. నేరస్వభావం ఉన్న వారు విచ్చలవిడిగా చెలరేగిపోతున్నారు. అలాంటి వారిని పోలీసులు అరెస్ట్ చేస్తున్న సందర్భాలు లేకపోవడం అందర్నీ ఆశ్చర్య పరుస్తోంది. మంగళగిరిలో నాగిరెడ్డి అనే వ్యక్తి వృద్ధుడ్ని ఇష్టం వచ్చినట్లుగా కొడితే పట్టించుకున్న వారు లేరు. అనంతపురం జిల్లా చిలమత్తూరులో ఫిర్యాదు చేయడానికి వెళ్లిన ఓ వ్యక్తిని ఎస్‌ఐ చితక్కొట్టాడు. ఈ రెండు ఘటనలు రెండు రోజుల్లో చోటు చేసుకున్నవే. పోలీసుల తీరు ఇలా ఉంటే.. నేరస్తులు రెచ్చిపోకుండా ఉంటారా అన్నట్లుగా పరిస్థితి మారిపోయింది. ఏ చట్ట అయినా నిలబడాలంటే? ఆమ్మో శిక్ష పడుతుందేమో అన్న భయం నేరస్తుల్లో ఏర్పడాలి. కానీ అలాంటివి ఏర్పడుతున్న సూచనలు కనిపించడం లేదు. ఫలితంగా చట్టం ఫెయిలవుతోంది. ప్రస్తుతం ఏపీలో జరుగుతున్న పరిణామాలు?. అవి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వైనం చూస్తే.. ఒకప్పుడు బీహార్‌లో ఉండే అక్రమాలు.. అరాచకాలు గుర్తుకు వస్తున్నాయని ఎక్కువ మంది అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం ఈ అంశాలపై సీరియస్‌గా దృష్టి పెట్టి తన..మన అని కాకుండా చట్టాన్ని అమలు చేస్తే.. వ్యవస్థ నిలబడుతుంది. లేకపోతే.. మొదటికే మోసం వస్తుంది.

# మారుతున్న రోడ్లు

తిరుపతి, మే 2 ఇది ఓబుళదేవరచెరువు మండలం ఇనగలూరు పంచాయతీలోని గొల్లపల్లె రహదారి. ఒకప్పుడు ఈ ఊరికి మట్టిరోడ్డే గతి. అడుగడుగునా కంకర తేలి, గుంతలమయంగా దర్శనమిచ్చేది. ప్రయాణానికి ఏమాత్రం అనువుగా ఉండేది కాదు. అత్యవసర పరిస్థితుల్లో ఎవరినైనా ఆస్పత్రులకు తరలించాలన్నా సాధ్యం కాని పరిస్థితి. చివరకు ఈ ఊరి యువకులకు పిల్లనిచ్చేందుకూ ఎవరూ ఆసక్తి చూపే వారు కాదు. అయితే ప్రస్తుతం పరిస్థితి మారిపోయింది. రూ.1.50 కోట్లతో 3.9 కిలోమీటర్ల మేర సిమెంట్ రోడ్డు నిర్మించారు. ప్రస్తుతం రాకపోకలు సాఫీగా సాగుతున్నాయి.



ఇది నల్లమాడ మండలం చారుపల్లి నుంచి సి.రెడ్డివారిపల్లి వరకు వెళ్లే రహదారి. దశాబ్దాలుగా ఈ రోడ్డు పరిస్థితి చాలా దారుణంగా ఉండేది. కొత్త ప్రభుత్వం వచ్చిన కొన్ని రోజులకే రూ.1.10 కోట్లతో కిలోమీటర్ మేర సిమెంట్ రోడ్డు నిర్మించారు. ప్రస్తుతం గ్రామ ప్రజలు హాయిగా ప్రయాణం సాగిస్తున్నారు. చుట్టుపక్కల పల్లెలతో రవాణా అనుసంధానమూ పెరిగింది. నాగరికతకు రహదారులను చిహ్నాలుగా భావిస్తారు. రోడ్లు బాగుంటే ఒక ప్రాంతానికి, మరో ప్రాంతానికి మధ్య అనుసంధానం పెరుగుతుంది. రవాణా సౌకర్యాలు మెరుగవడంతో అభివృద్ధి కూడా వేగంగా సాగుతుంది. ఈ విషయాలన్నింటికీ అధిక ప్రాధాన్యమిచ్చిన వైఎస్సార్‌సీపీ సర్కారు రహదారులకు మహర్దశ తీసుకొచ్చింది. ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంత రహదారులపై దృష్టి సారించి దశాబ్దాలుగా రాళ్లురప్పలతో అధ్వానంగా దర్శనిమిచ్చిన దారులను సుందరంగా మార్చేసింది. శ్రీసత్యసాయి జిల్లాలో 2021?22 ఆర్థిక సంవత్సరంలో 170 గ్రామీణ రహదారులు నిర్మించారు. మొత్తం 591.41 కిలోమీటర్ల మేర రోడ్లు కొత్తగా వేసి సౌకర్యాలు మెరుగుపరిచారు. దీంతో పాటు మరో 52 ప్రధాన రహదారుల్లో మరమ్మతుల కోసం రూ. 70 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. ఇప్పటికే రూ. 30 కోట్లు ఖర్చు చేసి 39 చోట్ల పనులు పూర్తి చేశారు. మరో 11 రహదారులకు సంబంధించి పనులు టెండర్ దశలో ఉన్నట్లు అధికారులు వివరించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో రహదారుల్లగుంతలు ఏర్పడి ప్రయాణం నరకంగా ఉండేది. రోడ్లను అభివృద్ధి చేయాలని గ్రామీణులు అనేక సార్లు విన్నవించినా అప్పట్లో నేతలు పట్టించుకోలేదు. కొన్ని చోట్లయితే తూతూమంత్రంగా శంకుస్థాపనలు చేసి ఆ తర్వాత మర్చిపోయారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక ఎన్నో ఏళ్ల సమస్యలకు పరిష్కారం దొరకడంతో గ్రామీణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పుష్ప స్టైల్ లో స్మగ్లింగ్

రాజమండ్రి, మే 2, ర్ర చందనం స్మగ్లింగ్ కథాంశంగా విడుదలైన 'పుష్ప' సినిమా ఇప్పుడు వైసీపీ ఎమ్మెల్యే అనుచరులకు స్ఫూర్తిగా నిలుస్తోంది. ఆ సినిమాలోలాగే పోలీసులకు దొరక్కుండా గంజాయి స్మగ్లింగ్ చేసేందుకు కొత్త కొత్త టెక్నిలను ఉపయోగిస్తున్నారు. పోలీసులకు చిక్కకుండా ఎర్రచందనం దుంగల స్మగ్లింగ్ ఎన్ని రకాలుగా చేయొచ్చో వెండి తెర మీద 70 ఎంఎంలో చూపింది పుష్ప సినిమా. అదే టెక్నిక్ ఫాలో అయ్యి గంజాయి స్మగ్లింగ్ చేసేద్దామనుకుని అడ్డంగా పోలీసులకు దొరికిపోయారు. అలా దొరికిపోయిన వారు నర్సీపట్నం వైసీపీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేశ్ అనుచరులని ఆరోపిస్తూ తెలుగుదేశం ఒక వీడియో రిలీజ్ చేసింది. ఆ వీడియోలో గంజాయి స్మగ్లింగ్ కు వారు అనుసరించిన టెక్నిక్, పోలీసులకు దొరికిపోయిన విధం ఉన్నాయి. లారీ కింద గంజాయి బస్తాలు పెట్టి స్మగ్లింగ్ చేస్తూ స్మగ్లర్లు దొరికి పోయిన వీడియోను తెలుగుదేశం పార్టీ ట్విట్టర్ లో పోస్టు చేసింది. లాంగ్ ట్రాలీ ఉన్న లారీలో ఓపెన్ టాప్ ట్రాలీలో ఇనుపవైర్ల లోడు ఉంచి..ట్రాటీకీ, యాక్సిల్ కు మధ్య ఉండే ఇనుప కమ్మీలపై పెద్ద సంఖ్యలో గంజాయి బస్తాలు ఉంచారు. పోలీసుల తనిఖీలో అవి బయటపడటంతో లారీనీ, గంజాయి బస్తాలనూ సీజ్ చేసి, అందులో ఉన్న వారిని అదుపులోనికి తసుకున్నారు. ఆ లారీలో ఉన్న వారు వైసీపీ ఎమ్మెల్యే అనుచరులని తెలుగుదేశం ఆరోపించింది. ఇంతకీ నర్సీపట్ల వైసీపీ ఎమ్మెల్యే ప్రముఖ దర్శకుడు పూరి జగన్నథ్ సోదరుడు కావడం విశేషం.

## మరోసారి మత్తు పదార్ధాల కలకలం

విజయవాడ, మే 2 విజయవాడలో డ్రగ్స్ కలకలం రేగింది. గతంలో జరిగిన ఘటనను మరవకముందే మరోసారి మత్తు పదార్థాలు బయటపడటం సంచలనంగా మారింది. గుంటూరు జిల్లాలోని సత్తెనపల్లి ప్రాంతానికి చెందిన సాయిగోపి అనే వ్యక్తి పంపిన పార్శిల్‌లో డ్రగ్స్ ఉన్నట్లు బెంగళూరులోగుర్తించారు. పార్శిల్ గురించి ఆరా తీయగా.. విజయవాడ డీటీఎస్ నుంచి సరైన వివరాలతో కెనడాకు వెళ్లినట్లు గుర్తించారు. పార్శిల్ లో నాలుగు కిలోల మత్తు పదార్థాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటనకు పాల్పడిన కొరియర్ బాయ్ తేజను గత నెల 27న బెంగళూరు పిలిపించి విచారించారు. అనంతరం అతడిని అరెస్టు చేశారు. పట్టుబడిన పార్శిల్‌లో పిరిడిన్ అనే నిషేధిత డ్రగ్‌ను గుర్తించారు. అనంతరం కస్టమ్స్ అధికారులు విజయవాడ పోలీసులకు సమాచారం అందించారు. డ్రగ్స్ కలకలం రేగడంతో స్థానిక పోలీసులు అప్రమత్తమయ్యారు. మత్తు పదార్థాలు ఎక్కడ నుంచి వస్తుందనే అంశంపై వివరాలు సేకరించేందుకు రెండు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. ఒక బృందాన్ని సత్తెనపల్లికి(, మరో బృందాన్ని బెంగళూరు ఎయిర్‌పోర్టు కస్టమ్స్ అధికారుల వద్దకు పంపారు. సాయిగోపి ఇటీవల రెండు సార్లు పచ్చళ్ల పార్శిల్స్ పంపినట్లు పోలీసులు గుర్తించారు. ఆ సమయంలో నిజంగా పచ్చళ్లు పంపాడా? లేదా ఇప్పటి లాగే డ్రగ్స్‌ను పంపాడా? అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. గుజరాత్ ముంద్రా పోర్టు డ్రగ్స్ కేసులో విజయవాడకు ప్రమేయం ఉందన్న వార్తలు సంచలనం సృష్టించాయి. డ్రగ్స్ పై వాస్తవాలు తెలుసుకునేందుకు జాతీయ దర్యాప్తు సంస్థ దర్యాప్తు ముమ్మరం చేసింది. విజయవాడ, చెన్నై, కోయంబత్తూర్‌లో ఇవాళ ఎన్ఐఏ సోదాలు చేపట్టింది. అఫ్గాన్ నుంచి ఇరాన్ మీదుగా ముంద్రా పోర్టుకు హెరాయిన్ సరఫరా అయినట్టు ఇప్పటికే అధికారులు గుర్తించారు. విజయవాడ సత్యనారాయణపురం గడియారం వారి వీధిలోని ఇంటి నెంబర్ 23-14-16 చిరునామాతో మాచవరం సుధాకర్ ఆషీ ట్రేడింగ్ కంపెనీని రిజిస్టర్ చేశారు. ఎన్ఐఏ అధికారులు ఆ ఇంట్లో సోదాలు చేశారు. స్థానికులను విచారించి వాంగ్మూలాలు తీసుకున్నారు.

## గుక్కెడు నీళ్లు కోసం పడరాని పాట్లు

కాకినాడ, మే 2, ఎండలు మండుతున్నాయి. భూగర్భ జలాలు తగ్గుతున్నాయి. గోదావరి జిల్లాలో తాగు నీటి సమస్య పెరుగుతోంది. ప్రధానంగా శివారు ప్రాంతాల ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారు.. గోదావరి చెంతనే ఉన్నా ఈ ప్రాంతాల్లో త్రాగునీటికి చింత తప్పడంలేదు. గోదావరి వాసులు త్రాగునీటి



కోసం చేస్తున్న ఫీట్లు, మహిళలు పడుతున్న పాట్లు అన్నీ ఇన్నీకావు,మండుతున్న ఎండలతో గోదావరి జిల్లాల ప్రజల గొంతు ఎండుతోంది. గుక్కెడు నీళు కోసం పడరాని పాట్లు పడుతున్నారు. ట్యాంకర్ల వద్ద మంచినీళ్లు పట్టుకోవడంలోనూ, సుదూర ప్రాంతాల నుండి నీళ్లు తెచ్చుకోవడానికి వీరు చేస్తున్న ఫీట్లు చూస్తే ఆశ్చర్యం కలగకమానదు. జిల్లా కేంద్రం కాకినాడ రూరల్ మండలం రాఘవేంద్ర పురం, శివకృష్ణాకాలనీ, హోప్ ఐలాండ్ కాలనీలో దాహం కేకలు వినిపిస్తున్నాయి. ఇక్కడ 600 కుటుంబాలు నివాసం ఉంటుండగా.. ఈ ప్రాంతంలో మూడు నెలలుగా పైపుల ద్వారా రక్షిత నీటి సరఫరా నిలిచిపోయింది. అరకొరగా వస్తున్నా రంగుమారి పురుగులతో వస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. దీంతో ఇక్కడి ప్రజలు మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు ట్యాంకర్ల ద్వారా పంపిణీ చేసే నీళ్లపై ఆధారపడుతున్నారు. వీటి కోసం మండుటెండలో వీరు పడుతున్న అవస్థలు అన్నీ ఇన్నీ కావు.. చిన్నా పెద్దా తేడా లేకుండా ఇంటిల్లిపాదీ నీటిని పట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏటా ఇదే సమస్యను ఎదుర్కొంటున్నామని.. శాశ్వత పరిష్కారం చూపించాలంటూ స్థానికులు వేడుకుంటున్నారు.

## కర్నూలుకు చేరిన లోకాయుక్త

కర్నూలు, మే 2, ఎట్టకేలకు ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త కార్యాలయాన్ని తెలంగాణ నుంచి కర్నూలు నగరానికి మార్చారు. ఏడాది క్రితం ఏపీ మానవహక్కుల కమిషన్, లోకాయుక్తలను ఏర్పాటు చేశారు. మానవహక్కుల కమిషన్ ప్రారంభం నుంచీ కర్నూలులో కార్యకలాపాలు చేపట్టింది. అయితే లోకాయుక్తను మాత్రం భవనం, ఇతర సౌకర్యాల కొరత వల్ల... ఏడాదిపాటు తెలంగాణ లోకాయుక్త కార్యాలయంలోనే కొనసాగించి... చివరికి మార్చి 18న కర్నూలుకు మార్చారు. లోకాయుక్త చట్టం ప్రకారం... ప్రభుత్వంలోని కిందిస్థాయి అటెండర్ నుంచి అత్యున్నత స్థాయి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వరకూ అన్ని స్థాయిల్లో జరిగే అవినీతిని ప్రశ్నిస్తూ పిటిషన్ వేయడానికి అవకాశం ఉంది. ఇలాగే... గ్రామస్థాయి ఎంపీటీసీలు, సర్పంచ్‌ల నుంచి ఇతర మండలస్థాయి ప్రజాప్రతినిధులు, జిల్లాస్థాయి ప్రజాప్రతి నిధులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అక్రమాల వరకూ ఆధారాలతో లోకాయుక్తలో పిటిషన్లు వేయ వచ్చు.అయితే ముఖ్యమంత్రి మీద ఆరోపణలు చేస్తూ పిటిషన్లు వేయడానికి లోకాయుక్త చట్టం ఒప్పుకోదు. ఇది రాష్ట్ర స్థాయి చట్టం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1985?1986ల మధ్య మొదటి సారి లోకాయుక్తను ఏర్పాటు చేశారు. ఆనాటి లోకాయుక్త చట్టమే నేటి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయి.లోకాయుక్త కార్యాలయంలో లభించే సంబంధిత ఫార్మాట్‌లో వివరాలు భర్తీ చేసి, ఆరోపణలకు సంబంధించిన ఆధారాలు జతచేసి, విజ్ఞాపన పత్రాన్ని కూడా చేర్చి కేవలం రూ. 150 ఫీజు చెల్లించి అప్లికేషన్ సమర్పించాలి. ఈ అప్లికేషన్‌ను ఒక అడ్వకేట్‌తో సర్టిఫై చేయించాలి. లోకాయుక్తకు ఛైర్మన్‌గా పదవీ విరమణ పొందిన హైకోర్ట్ జడ్జీలను నియమిస్తున్నారు. రిజిస్ట్రార్లుగా జిల్లా జడ్జీలు పనిచేస్తు న్నారు. సివిల్, క్రిమినల్ కోర్టులకున్న అధికారాలన్నీ లోకాయుక్తకు ఉన్నాయి. లోకాయుక్తకు పిటీషన్లు పోస్టు ద్వారా కూడా పంపవచ్చు. ప్రస్తుత లోకాయుక్త చిరునామా: ఏపీ లోకాయుక్త, 96/3/721241, సంతోష్ నగర్, మెయిన్‌రోడ్, మహేంద్ర షోరూమ్ పక్కన, కర్నూలు?518006.

## విశాఖలో నిషేధిత మత్తు ఇంజక్షన్లు కలకలం

విశాఖపట్నం విశాఖలో నిషేధిత మత్తును కలిగించే ఇంజక్షన్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నగర పోలీసు కమిషనర్ శ్రీకాంత్ ఆదేశాలతో... ఎస్బి ఏడీసీపీ ఆనందరెడ్డి పర్యవేక్షణలో టాస్క్ ఫోర్స్ ఏసీపీ త్రినాథరావు నేతృత్వంలో సిబ్బంది నిఘా పెట్టారు. వెంకోజీపాలెం వద్ద ఓ ఆసుపత్రి సమీపంలో కొంతమంది యువకులు ఇంజక్షన్లను కలిగి ఉన్నారని, యువతకు వీరు విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో శనివారం దాడులు జరిపారు. భీమిలికి చెందిన పి.శ్రీను (39), అల్లిపురానికి చెందిన పి.రవికుమార్(26)లు అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లు గుర్తించి, తనిఖీలు జరిపారు.

# ఎండలతో జరాభద్రం



హైదరాబాద్, మే 2, (న్యూస్ పల్స్)రాష్ట్రం నిప్పులకుంపటిలా మారింది. మండు టెండలు, వడగాడ్పులు, ఉక్కబోత రోజురోజుకూ ఉగ్రరూపం దాలుస్తున్నాయి. వీటిని తట్టుకోలేక జనం అల్లాడిపోతున్నారు. మే నెలలో ఎండలు మరింత ముదిరి 45 నుంచి 48 డిగ్రీల దాకా ఉష్ణోగ్రతలు నమోదుకావచ్చుని వాతావరణ శాఖ సైతం హెచ్చరిస్తోంది. ఇప్పటికే పలుచోట్ల ఉష్ణోగ్రతలు 42, 43 డిగ్రీలకు చేరుకున్నాయి. హైదరాబాద్‌సహా మరికొన్ని చోట్ల ఎండ తక్కువగా ఉన్నట్టు కనిపిస్తున్నా, వడగాడ్పుల వేడి, ఉక్కబోత వంటివి జనాలను హడలెత్తిస్తున్నాయి.రాత్రి అయినా చల్లబడని వాతావరణంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మే నెలలో భానుడి భగభగలతో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. ఇలాంటి వాతావరణంలో వడదెబ్బతోపాటు జలుబు, దగ్గు, తలనొప్పి, వాంతులు, విరేచనాలు, మెదడు లాగినట్లు ఉండటం వంటివి చోటుచేసుకుంటాయని పేర్కొంటున్నారు. బరువులు ఎత్తడం, ఇతర శారీరక అలసట కలిగించే పనులేవీ చేయకపోయినా చెమటలు పట్టి శరీరం నుంచి సోడియం, పొటాషియం, క్లోరైడ్స్ తగ్గిపోతాయని, ఆ విధంగా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అంటున్నారు.వృద్ధులు, చిన్నపిల్లలు ఇళ్లలోనే ఉన్నా అధిక ఉష్ణోగ్రతలు వారిపై అధిక ప్రభావం చూపుతాయి. రోగనిరోధకశక్తి తక్కువగా ఉన్న వృద్ధుల్లో సోడియం స్థాయిలు తగ్గిపోవడం వల్ల అయోమయం, ఎటూ తోచని తీరుతోపాటు కోమాలోకి వెళ్లే అవకాశాలుంటాయి. వడగాల్పులు చెవుల్లోకి వెళ్లి కళ్లు మంటలెక్కడం, మెదడు ప్రభావితమై, ఒళ్లునొప్పులతో జ్వరమొచ్చినట్టుగా అవుతుంది.ఆహారాన్ని అరిగించే ఎంజైమ్స్ పొడిబారిపోయి నీళ్ల విరేచనాలు వంటి వాటికి దారితీయవచ్చు. అందువల్ల తరచూ నీళ్లు, మజ్జిగ, నిమ్మకాయ నీళ్లు తాగాలి. ప్రస్తుత పరిస్థితుల్లో ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల మధ్య ఇళ్ల నుంచి బయటకు వెళ్లకపోవడం మంచిది. ఆఫీసుల్లో, ఇళ్లలో ఏసీలు, కూలర్లతో 18?20 డిగ్రీల వాతావరణంలో ఉండి 40 డిగ్రీలకు పైబడిన బయటి ప్రాంతాలకు వెళ్లొద్దు. కొద్దిసమయం 30?35 డిగ్రీలున్న ప్రదేశంలో ఉండి వేడికి అలవాటు పడ్డాక బయటకు వెళ్లాలి.ఒక్కసారిగా వాతావరణ మార్పు సంభవించే చల్లటి ప్రదేశం నుంచి వేడి ప్రాంతానికి, వేడి ప్రదేశం నుంచి చల్లని ప్రాంతాలకు రావడం, పోవడం వంటివి చేస్తే వడదెబ్బ తగిలే అవకాశాలు ఎక్కువ. ఇళ్లలోనే తాజా పండ్లరసాలు, నిమ్మకాయ నీళ్లు, ఉప్పు, చక్కెర కలిపిన పలుచటి మజ్జిగ తాగడం మంచిది.

# ఏప్రిల్‌లో భారీగా పెరిగిన విద్యుత్ వినియోగం.. కారణం ఇదే..



న్యూఢిల్లీ : బబీఎవతీ ప్రభావంతో గత నెల జీజూతీతిశ్రీ లో విద్యుత్ వినియోగం భారీగా పెరిగింది. గతేడాది ఏప్రిల్‌తో పోల్చితే 13.6 శాతం మేర పెరుగుదలతో 132.98 బిలియన్ యూనిట్లకు చేరిందని ఇవనిబితీజీశ్రీ జూనీలివతీ ఎతినితిబబితీఎ వెల్లడించింది. వేసవి ప్రభావం ముందుగానే మొదలవ్వడంతో ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకున్నాయని పేర్కొంది. గతేడాది ఏప్రిల్‌లో 117.08 బిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరిగిందని పోల్చింది. ఒకరోజు గరిష్ఠ విద్యుత్ వాడకం ఈ ఏడాది ఏప్రిల్‌లో 207.11 గిగా వాట్స్‌గా ఉంది. కాగా ఏప్రిల్ 2021లో ఇది 182.37 గిగావాట్లు.. ఏప్రిల్ 2020లో 132.73 గిగావాట్లుగా ఉందని వివరించింది. 2020లో కేంద్ర ప్రభుత్వం విధించిన లాక్‌డౌన్ కారణంగా విద్యుత్ వినియోగం పరిమితంగా ఉంది. కరోనాకు ముందు ఏడాది 2019 ఏప్రిల్‌లో 110.11 బిలియన్ యూనిట్లుగా ఉందని పేర్కొంది. విద్యుత్ డిమాండ్, వినియోగం పెరుగుదల రానున్న నెలల్లో ఆర్థిక వృద్ధిని తెలియజేస్తున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కరోనాకు సంబంధించిన ఆంక్షలన్నీ దాదాపు తొలగిపోవడంతో ఆర్థిక వ్యవస్థలో కార్యకలాపాలు జోరందుకోవడాన్ని సూచిస్తున్నాయని చెబుతున్నారు. మే నెలలో కూడా ఆర్థిక కార్యకలాపాలు భారీ స్థాయిలోనే కొనసాగుతాయని, విద్యుత్ వినియోగం కూడా అధికంగా ఉంటుందని విశ్లేషిస్తున్నారు.ఈ ఏడాది ఎండాకాలం ముందుగానే మొదలయింది. ఈ ప్రభావంతో అనూహ్యంగా విద్యుత్ వినియోగం, డిమాండ్ రెండూ పెరిగాయి. ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ ప్రభావంతో దేశంలో వాణిజ్య, పారిశ్రామిక రంగాల విద్యుత్ అవసరాలు పెరిగాయని పేర్కొన్నారు. ఈ ఏడాది జనవరిలో కరోనా థర్డ్‌వేవ్ దేశంపై ప్రభావం చూపింది. దీంతో అనేక రాష్ట్రాలు స్థానికంగా ఆంక్షలు విధించడంతోపాటు వారాంతపు కర్ఫ్యూలు విధించాయి. బార్లు, రెస్టారెంట్లతోపాటు పలు వాణిజ్య సముదాయాలపై ఆంక్షలు విధించాయి. ఆ తర్వాత క్రమంగా ఆంక్షలను సడలించిన విషయం తెలిసిందే.

# రైతు సందర్శన సభను విజయవంతం చేయాలి

### కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ

బెల్లంపల్లి మే 2 రైతు సందర్శన సభను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాలా సురేఖ ప్రేమ్ సాగర్ పేర్కొన్నారు మే 6న వరంగల్ జిల్లాలోని సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలో రైతు సందర్శన సభను నిర్వహిస్తున్నామని ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ హాజవుతున్నట్లు తెలిపారు. ఈ మహాసభకు బెల్లంపల్లి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు భారీ ఎత్తున తరలి రావాలి అని సూచించారు..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తున్నారు.రైతులు వరిపంట వెయిద్దని సూచించారు, వరిపంటను పండిచే రైతులు వరి పంటను వేసిన వారు తక్కువ రేటుకు అమ్ముకొని తీవ్రంగా నష్టపోయారు.దీంతో రైతులు టిఆర్ ఎస్ ప్రభుత్వం పై అసంతృప్తి తో ఉన్నారు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఐకెపి సెంటర్లు .రైతు మార్కెట్ ఏర్పాటు చేసి వడ్లను కొనుగోలు చేశారు. ఒకేసారి రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుంది అని అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి అరువిడతలుగా చేశారు దానివల్ల రైతులు అప్పుకట్టలేక ఆత్మహత్యలు ఎక్కువ ఐపోయాయి,ఆనాడు ఉచితంగా యూరియా, ఎరువులు ఇస్తా అని చెప్పి, రైతుబంధు పేరిట భూస్వాములను పెంచి పోషిస్తున్నారు. నిజమైన రైతు ప్రేమ ఉంటే కౌలు రైతులకు రైతుబంధు అందచేయాలి.ధరణి పోర్టల్ పేరుతో భూస్వాములకు భూమి హక్కులు కల్పిస్తు,ఎన్నో ఏళ్ళు గా వ్యవసాయం చేస్తున్న రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు.కెసిఆర్ రైతులు పండించే పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయడానికి ఎఫ్ సి ఐ ద్వారా కొనుగోలు చేస్తే ప్రభుత్వం 15వందల కోట్ల రూపాయలు ప్రభుత్వంపై భారం పడుతుంది, కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రబుత్వం 3500కోట్ల రూపాయలు నష్టం భరిస్తుంది అని అన్నారు, అంటే రానున్న ఎన్నికల్లో పోటీ చేయడానికి ఎలక్షన్ ఖర్చుల కోసం 2వేల కోట్ల రూపాయలు రైతుల పేరిట మోసం చేస్తున్నారని ఆమె విమర్శించారు. దీనిపై ప్రతి ఒక్కరూ ఆలోచించి టీఆర్ ఎస్ ప్రభుత్వం ము బుద్ధిచెప్పాలని పేర్కొన్నారు. ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలను, నష్ట పోయిన రైతులను పరామర్శిస్తారు అని అన్నారు. మే7న రాహుల్ గాంధీ హైదరాబాద్ లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం పర్యటన ను వెళ్లకుండా అడ్డుకునే ప్రయత్నం గా ఆయనకు అనుమతి నిరాకరించారు. ఉస్మానియా విసి పై నిరసన తెలిపిన ఎన్ ఏస్ యూ ఐ నాయకులను,రిమాండ్ కు తరలించారు,ఇదేంటి అని అడగడానికి వెళ్లిన జగ్గారెడ్డి లాంటి సీనియర్లపై పోలీసులు కేసులు నమోదు చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తు,ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా వాటిని ఖండిస్తున్నట్లు ఆమె తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఈమధ్య పట్టణంలోని షంషేర్ నగర్ లో పేదల ఇల్లు ఇల్లు కట్టుకొని మున్సిపల్ బకాయిలు చెల్లిస్తూ కరెంటు మీటర్ లు అన్ని ఉన్న పేదల ఇళ్లను కూల్చివేయడం చాలా అన్యాయమని ఆమె అన్నారు..మే 6న జరిగే రైతు సందర్శన సభను అత్యధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు..ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు బెల్లంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ చిలుముల శంకర్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండి ప్రభాకర్,ఎన్ ఎస్,యుఐ జిల్లా అధ్యక్షుడు ఆదర్శ్ వర్ధన్,డిసిసి ఉపాధ్యక్షుడు తొంగల మల్లేష్,సీనియర్ నాయకులు డికె రాజలింగు,కౌన్సిలర్ గుజ్జ రవి,నాయకులు ఎనగందుల వెంకటేష్, రేగంట రాజలింగు,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మహేందర్,దర్ని సత్తయ్య, ఏల్పుల రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

# దేశ సమైక్యతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

### మానవ్యలంతా సోదరభావంతో ఉండాలి
### రామకృష్ణ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్
### యాద రామకృష్ణ

కోరుట్ల మే 02( దేశ సమైక్యతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని రామకృష్ణ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ ఆన్నారు.సోమవారం కోరుట్ల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని 15 మంది నిరుపేద ముస్లిం మైనారిటీ లకు నిత్యావసర సరుకులను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు సుజాయిత్ అలీ, రామకృష్ణ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ ,డైరెక్టర్ అంజయ్య గౌడ్ హజరై నిరుపేద ముస్లిం మైనారిటీ లకు నిత్యావసర సరుకులనుపంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సమైక్యత కోసం అందరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు.సర్వమత సారంశం ఒక్కటేనని ,మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. భారతదేశం విభిన్న కులాల, విభిన్న మతాలకు నిలయం అని అన్నారు. అలాంటి దేశంలో కొందరు స్వార్థ రాజకీయ లబ్ధి కోసం ప్రజల మధ్య చీలికలు తీసుకువస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేసే సామాజిక సేవ కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గాడిపెల్లి హరిప్రియ,అంజయ్య గౌడ్,ఆకుల రాజేష్ ,కళాశాల ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో టీచర్లకు గాయాలు

కర్నూలు రోడ్డు ప్రమాదంలో పదకొండు మంది టీచర్లకు గాయాలయ్యాయి. కర్నూలు నుండి నంద్యాల కు తూఫాన్ వాహనం లో ప్రయాణిస్తుండగా ఓర్వకల్ మండలం సోమయాజుల పల్లె ఘాట్ రోడ్డు వద్ద టైర్ పగలడంతో ప్రమాదం జరిగింది. ప్రమాదం లో గాయపడిన వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషమంగా ఉన్న వారిని మెరుగైన చికిత్స కోసం కర్నూలు కు తరలించారు.

## తాజా మాజీలలో అసంతృప్తి

విజయవాడ, మే 2, (న్యూస్ పల్స్)వైసీపీమాజీ మంత్రుల తీరు చూస్తుంటే.. పార్టీలో ఆల్ ఈజ్ నాట్ వెల్ అనిపించక మానదు. సీఎం అభీష్టం మేరకు ఆయన అప్పగించిన బాధ్యతలను మనస్ఫూర్తిగా నిర్వర్తిస్తామని వారు చెప్పిన మాటలు పెదవుల చివరి నుంచి వచ్చినవేనన్నఅనుమానాలు పార్టీ కేడర్ లోనే వ్యక్తమౌతున్నాయి. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ నెల్లూరుజిల్లాలో చేసిన రచ్చమరువక ముందే.. ఆ స్థాయిలో కాకపోయినా మరో మాజీ మంత్రి పేర్ని నాని తన అసమ్మతినీ, అసంతృప్తినీసున్నితంగానే అయినా గుర్తించదగ్గ స్థాయిలో ప్రదర్శించారు. కేంద్ర మంత్రి పర్యటనలో మాజీ మంత్రి పేర్ని నాని అంటీ ముట్టనట్టుగా వ్యవహరించారు. పర్యటన ఆద్యంతం ఒక ప్రేక్షకుడిలా దూర దూరంగా ఉండిపోయారు. గిలకల దిండి హార్బర్ పరిశీలనకు కేంద్ర మత్స్యశాఖ మంత్రి మురుగన్ పర్యటించారు. మంత్రి సిదిరి అప్పలరాజుతో కలిసి కేంద్ర మంత్రి గిలకలదిండి హార్బర్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పేర్ని నాని కూడా హాజరయ్యారు. అయితే ఆయన కనీసం మంత్రుల దగ్గరకు కూడా రాలేదు. ఏదో సంబంధం లేని కార్యక్రమానికి హాజరైనట్లుగా వారికి దూరంగా ఉండిపోయారు. మంత్రి సిదిరి అప్పలరాజు స్వయంగా వెళ్లి పనుల పరిశీలనకు రావలసిందిగా కోరినప్పటికీ పేర్ని నాని పట్టించుకోలేదు. ఆ తరువాత జరిగిన సభలో మాత్రం మంత్రి మాట్లాడారు. ఆ మాటలు కూడా ముక్తసరిగా, ఆయన సహజ వాగ్ధాటిని భిన్నంగా ఉన్నాయి. కేంద్ర మంత్రి తెలుగులో చక్కగా మాట్లాడతారని ప్రశంసించి...తాను పనుల పరిశీలను దూరంగా ఉండటానికి ఎప్పుడూ చూసే పనులే కాదా అని ముక్తాయింపు ఇచ్చారు.పేర్ని నాని కేంద్ర మంత్రి పర్యటనకు హాజరై కూడా దూరదూరంగా మెలగడం, ముక్త సరిగా మాట్లాడటానికి కేబినెట్ లో స్థానం దక్కలేదన్న అసంతృప్తే కారణమని పరిశీలకులు విశ్లేషిస్తుంటే.. పార్టీ వర్గాలు తాను ఉంటే కొత్త మంత్రి స్వేచ్ఛగా మెలగలేరన్న భావనే పేర్ని నాని ఈ కార్యక్రమంలో అంటీముట్టనట్లు వ్యవహరించడానికి కారణమని చెబుతున్నారు.

## నేరాంధ్రప్రదేశ్ గా ఏపీ

కడప వైకాపా పాలనలో రాష్ట్రం రేప్ ల ఆంధ్రప్రదేశ్ గా, నేరాంధ్రప్రదేశ్ గా తయారయింది. రేపల్లె రైల్వేస్టేషన్ లో భర్త కళ్లెదుటే ఒక మహిళ పై ముగ్గురు కామాంధులు ఆత్యాచారం చేయడం సభ్య సమాజానికి సిగ్గు చేటని ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తులసి రెడ్డి అన్నారు. నిందితులు తాగిన మైకంలో ఉన్నట్టుంది తెలుస్తోంది. నేరాలు జరిగిన అనేక సందర్భాలలో నేరస్థులు మద్యం సేవించడం గానీ, లేక గంజాయి తదితర మత్తు పదార్థాల ప్రభావంలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా వైకాపా ప్రభుత్వం రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలి. మత్తు పదార్థాలను అరికట్టాలి. వైకాపా ప్రభుత్వం లీకుల ప్రభుత్వంగా తయారయ్యింది. బుధవారం పదోతరగతి తెలుగు ప్రశ్న పత్రం లీకయ్యింది. గురువారం హింది ప్రశ్న పత్రం లీకయ్యిందని అన్నారు. శుక్రవారం ఇంగ్లీష్ ప్రశ్నపత్రం లీకయ్యింది. గతంలో ఒక్క ప్రశ్నపత్రం లీకు అయినందుకే నాటి విద్యాశాఖ మంత్రి ముద్దు కృష్ణమనాయుడు మంత్రి పదవికి రాజీనామా చేశారు. నైతిక విలువలు వుంటే, ముఖ్య మంత్రి, విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని అన్నారు..

## తిరుమలలో కిడ్నాప్ కలకలం

తిరుమల, మే 2, తిరుమలలో కిడ్నాప్ కలకలం రేపింది. ఐదేళ్ల బాలుడు కిడ్నాప్‌కు గురయ్యాడు. బాలుడిని మరో మహిళ ఎత్తుకుపోయింది. గులాబీ కలర్ టాప్, క్రీమ్ కలర్ ప్యాంట్ ధరించి, గుండుతో మహిళ బాలుడ్ని తీసుకెళ్తున్న విజువల్స్ సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. మరి, ఏం మాయ మాటలు చెప్పిందో ఏమో, బాలుడు కూడా ఆమెతో వెళ్తున్నట్లు దృశ్యాల్లో కనిపిస్తోంది. బాలుడిని గుర్తుతెలియని మహిళ ఎత్తుకెళ్లడంతో తల్లి తల్లిడిల్లిపోతోంది. తన కొడుకును వెతికి పెట్టమని పోలీసులను వేడుకుంటోంది. తల్లి కంప్లైంట్‌తో బాలుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు పోలీసులు. సీసీ ఫుటేజ్ ఆధారంగా సెర్చింగ్ చేస్తున్నారు. బాలుడిని తీసుకెళ్లిన ఆ మహిళ ఎవరో, ఎక్కడ్నుంచి వచ్చిందో గుర్తించే పనిలో పడ్డారు పోలీసులు. కిడ్నాపర్ ఇంకా తిరుపతి దాటి వెళ్లలేదని భావిస్తున్న పోలీసులు, ఆమెను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. ఎవరికైనా బాలుడి జాడ తెలిస్తే 9440796769, 9440796772 నంబర్లకు తెలియజేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.కిడ్నాప్‌కు గురైన బాలుడిని తిరుపతి దామినీడుకు చెందిన గోవర్ధన్ రాయల్‌గా పోలీసులు గుర్తించారు. కడపకు చెందిన దంపతులు తిరుపతికి వచ్చి స్థిరపడ్డారు. తిరుమల కొండపై పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. భర్త స్థానికంగా పని చేసుకుంటుండగా.. భార్య తిరుమల కొండపై తిరునామాలు పెడుతూ ఉంటుంది. ఈ క్రమంలోనే ఆదివారం సాయంత్రం తల్లి భక్తులు నామాలు పెడుతూ.. పిల్లాడిని పక్కన కూర్చోబెట్టింది. అయితే, వెంకన్న ఆలయం ఎదురుగా కూర్చొని ఉన్న బాలుడిని మహిళ కిడ్నాప్ చేసింది

## ఏపీలోనే తక్కువ సీసీ కెమెరాలు

విజయవాడ, మే 2, దేశంలోని అన్ని రాష్ట్రాల్లో భద్రతా చర్యలపై కేంద్ర హోంమంత్రిత్వశాఖ సమీక్షించింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలలో వాడుతున్న సీసీ కెమెరాల సంఖ్యను కేంద్ర హోంశాఖ పరిధిలోని పోలీస్ పరిశోధన అభివృద్ధి సంస్థ (బీపీఆర్‌డీ) వెల్లడించింది. 2021, జనవరి 1వ తేదీ నాటికి దేశంలోనే అత్యధికంగా తెలంగాణలో 2,82,558 సీసీ కెమెరాలు ఉన్నట్లు తెలిపింది. అయితే పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో సీసీ కెమెరాల సంఖ్య

చాలా తక్కువగా ఉన్నట్లు బీపీఆర్‌డీ పేర్కొంది. ఏపీలో కేవలం 20,968 సీసీ కెమెరాలు మాత్రమే ఉన్నాయని వివరించింది.అటు ఏపీకి పొరుగున ఉండే తమిళనాడులోనూ 1,50,254 సీసీ కెమెరాలు ఉన్నట్లు పోలీస్ పరిశోధన అభివృద్ధి సంస్థ తెలిపింది. ఏపీలో మొత్తం 1,021 పోలీస్ స్టేషన్‌లు ఉండగా కేవలం 600 పోలీస్ స్టేషన్‌ల పరిధిలోనే సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని 421 పోలీస్ స్టేషన్‌లలో అసలు సీసీ కెమెరాలే లేకపోవడం గమనార్హం. అటు ఏపీలోని 65 పోలీస్ స్టేషన్‌లకు వాహనాలు కూడా లేవు. 34 పోలీస్ స్టేషన్‌లలో టెలిఫోన్ సౌకర్యం లేదని బీపీఆర్‌డీ వెల్లడించింది. కాగా నేర నియంత్రణలో సీసీ కెమెరాల ఏర్పాటు పోలీసులకు ఎంతో సహకరిస్తుందన్న విషయం అందరికీ తెలిసిందే.

# ఘనంగా ఏ ఐ వై ఎఫ్ 63 వ వ్యవస్థాపక దినోత్సవం

## వనుగుపల్లి పంచాయతీ బాగారుమెట్టలో.ఎ వై ఎఫ్ కార్యవర్గ సభ్యులు అమార్ వెల్లడి

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఉదయం న్యూస్:-అఖిల భారత యువజన సమాఖ్య 63 వ్యవస్థాపక దినోత్సవం పాడేరు మండలం వనుగుపల్లి పంచాయతీ బంగారుమెట్ట గ్రామంలొ కాదేలి చంటి బాబు అధ్యక్షతన ఏఐవైఎఫ్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొని ఏ ఐ వై ఎఫ్ జెండా ను ఆవిష్కరించారు. అనంతతరం అమర్ మాట్లాడుతూ బ్రిటిష్ పరాయి పాలకులు భారత దేశాన్ని పరిపాలిస్తున్న తరుణంలో దేశ స్వతంత్రం కోసం 1934లో ఆంధ్ర రాష్ట్ర యువజన సమాఖ్యగా ఏర్పడి స్వతంత్ర పోరాటంలో యువకులను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయడంలో కీలక పాత్ర పోషించిందని. స్వాతంత్రం అనంతరం 1959 మే 3న ఢిల్లీలో అఖిల భారత యువజన సమాఖ్య గా అవతరించి దేశవ్యాప్తంగా నిరుద్యోగ నిర్మూలనకు విద్య,వైద్యం, ఉపాధి కోసం అలుపెరగని పోరాటం నిర్వహిస్తున్నదని, 18 సంవత్సరాలకే ఓటు వయోజన హక్కును పోరాడి సాధించిందనీ, ఉద్యోగమైనా ఇవ్వండి అన్నమ్మైన పెట్టండి అని జాబ్ ఆర్ జైల్ అనే నినాదంతో కన్యాకుమారి నుండి కాశ్మీర్ దాకా యువతను భాగస్వామ్యం చేసుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించిందని అన్నారు.అలానే బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి మేకిన్ ఇండియా పేరుతో దేశంలో నూతన పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగం లేకుండా చేస్తానన్న మోడీ జాతీయ ప్రభుత్వ సంస్థలన్నింటిని కూడా కార్పొరేట్లమయం చేస్తున్నాడని, దేశ సంపదను ప్రైవేటుపరం చేస్తున్నారని అన్నారు. ఉక్కు ఆంధ్రుల హక్కు అనే ఉద్యమంలో 32 మంది అమరవీరుల నెత్తుటి పునాదుల మీద ఏర్పడిన విశాఖ ప్లాంట్ ప్రైవేట్ కంపెనీ కి అప్పజెప్పడం ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే పోరాటాన్ని మళ్ళీ పుణికిపుచ్చుకొని విశాఖ స్టీల్ ప్లాంట్ కాపాడటం కోసం ప్రాణాలైనా లెక్కచేయకుండా పోరాడతామని అన్నారు. అలానే మన్యంలో బాక్సైట్, లాటరైట్,ఎర్రమట్టి,నల్లరాయి,ఇసుకమైనింగ్ తవ్వకాలకు ఇష్టానుసారంగా అనుమతులు ఇస్తున్నటువంటి ప్రభుత్వాలకి వ్యతిరేకంగా అక్రమ మైనింగ్ తవ్వకాలను నిలిపివేయాలని అఖిల భారత యువజన సమాఖ్య పోరాడుతుందని అన్నారు. విశాఖ మన్యంలో పెద్దఎత్తున నిరుద్యోగ యువత ఉన్నప్పటికీ ఉపాధి అవకాశాలు చూపించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల మరియు అటవీ ఉత్పత్తులు మీద పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక గిరిజన యువతికి ఉపాధి చూపించాలని డిమాండ్ చేశారు. అలానే 11 మండలాల్లో కూడా రైతులకు కోల్డ్ స్టోరేజ్ లో ఏర్పాటు చేసి వ్యవసాయ ఉత్పత్తులు నిల్వలు ఉంచుకునే దానికి గిరిరైతులకు గిట్టుబాటు ధర వచ్చిన తర్వాత గిరిజన రైతులు ఉత్పత్తుల్ని అమ్ముకునే దానికి ప్రభుత్వాలు అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కోల్డ్ స్టోరేజ్ లను ఏర్పాటు చేయాలని దాని కోసం అఖిల భారత యువజన సమాఖ్య భవిష్యత్తులో రైతుల్ని, యువతని మమేకం చేసుకొని ఉద్యమాన్ని నిర్వహిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఏఐవైఎఫ్ నాయకులు మువ్వలి లక్ష్మణ్ మాట్లాడుతూ బంగారుమెట్ట గ్రామంలో మంచినీటి సమస్య ఉ



న్నదని దీనికోసం ఉద్యమం నిర్వహిస్తామని అధికారుల దృష్టికి తీసుకెళ్లి మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు కోసం పోరాడుతామని అలానే అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేయకుండా అధికారులు నిర్లక్ష్య వైఖరి చూపిస్తున్నారని దానికోసం రేషన్ కార్డులు మంజూరు అయ్యేంత వరకు అలానే అర్హులైన యువతకు ఓటు వయోజన హక్కు కోసం అనేక సార్లు అప్లై చేసుకున్నప్పటికీ వారికి ఓటు హక్కు కల్పించకుండా తనయొక్క ఓటు హక్కుని వినియోగించుకొకుండ తమ యొక్క ఓటు వేసే కాలాన్ని అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కె.సోమేశ్, బి.వివేక్, కె. లక్ష్మణ్, కె. సంతోష్, డీ.కుమార్,కే.వినోద్, డి.అప్పన్న,యం.వెంకట్,మువ్వల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్ లో భూకబ్జాలు నకిలీ ఇంటి పట్టాలు

## తయారుచేసే జాబితా సామాజిక మాధ్యమాల్లో హల్ చల్

## జాబితాలో మున్సిపల్ వైస్ చైర్మన్ కౌన్సిలర్ మరికొంతమంది పెద్ద మనుషులు

బద్వేలు, బద్వేల్ పట్టణంలో భూకబ్జాలు చేసేవారు నకిలీ ఇంటి పట్టాలు తయారుచేసే వారి జాబితా సామాజిక మాధ్యమాల్లో గత రెండు హల్ చల్ చేస్తుంది భూకబ్జాలు నకిలీ ఇంటి పట్టాలు తయారు చేసే వాళ్ళు అధికార పార్టీకి చెందిన పలువురు ఆ జాబితాలో ఉన్నారు మున్సిపల్ వైస్ చైర్మన్ తో పాటు ఒక మున్సిపల్ కౌన్సిలర్ వామపక్ష పార్టీలకు చెందిన మరో ముగ్గురు తెలుగుదేశం పార్టీకి చెందిన మరికొందరు తోపాటు సమాజములో పెద్ద మనుషులు గా చలామణి అవుతున్న మరికొందరు ఒక న్యాయవాది రెవెన్యూ సంబంధించిన మరో ఇద్దరు ఈ జాబితాలో ఉండడం గమనార్హంబద్వేల్ పట్టణం మున్సిపాలిటీ తోపాటు బద్వేలు గోపవరం మండలాల మేలు కలయిక ఈ రెండు మండలాల్లో ప్రభుత్వ స్థలాలు ప్రభుత్వ భూములే ఎక్కువ 85% భూములు స్థలాలు ప్రభుత్వానికి సంబంధించినవే గత మూడు సంవత్సరాలుగా భూకబ్జాలు ఆక్రమణలు నకిలీ ఇంటి పట్టాలు యదేచ్చగా జరుగుతున్నాయి బద్వేల్ ఆర్డీవో గా ఆకుల వెంకట్ రమణ బాధ్యతలు స్వీకరించిన తర్వాత వీటికి కొంతలో కొంత బ్రేక్ పడింది గత రెండు రోజుల ంగా సామాజిక మాధ్యమాల్లో దాదాపు 50 మంది పేర్లతో ఒక జాబితా బయటికి వచ్చింది ఈ జాబితాను వైరల్ చేశారుజాబితాలో ఉన్నవారందరూ అలాంటి వారే అని పలువురు బాధితులు చెబుతున్నారు వామపక్ష పార్టీ చెందిన ముగ్గురు వ్యక్తులు ఇదే పని చేసేవారు వారు ఎవరనేది స్పష్టంగా ఆ జాబితాలో తెలిపారు సమాజాన్ని ఉద్ధరించడానికి తాము పోరాడుతున్నామని చెప్పుకో డానికి వారు ఇప్పటికి కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉంటారు వారిని చూసి ప్రజలు చీ కొడుతుంటారు అయినా వారి పనుల్లో ఏమాత్రం మా మార్పు రాకపోవడం విచారకరం కబ్జాలు నకిలీ ఇంటి పట్టాలు చేయడమే వారు పరమావధిగా పెట్టుకొని ఇప్పటికీ అదే పనిలో బిజీబిజీగా ఉంటారు ఈ విషయం అధికారులు అధికారుల దృష్టి కూడా వచ్చింది వచ్చిందే ఇప్పటికీ వారు ఇలాంటి పనులే చేస్తున్నారంటే సిగ్గు పడాల్సిన అవసరం ఎంతైనా ఉ ంది జాబితాలో వచ్చిన పేర్లు ఉన్నాయి ఒక రెవెన్యూ అధికారి పక్కాగా ధృవీక రించా రు జాబితాలో ఉన్న వీరంతా నకిలీ ఇంటి పట్టాలు భూక బ్జాలు చేసేవారని ఆయన పేర్కొన్నారు వీరితో పాటు మరికొందరు ఇలాంటి పనులు చేసే వారు ఉన్నట్లు అధికారి తెలిపారు వీరిపై త్వరలో చట్టపరమైన చర్యలు ఉంటాయని ఇంకా పలువురు మీద నిఘా వేసి ఉంచినట్లు ఆ అధికారి తెలిపారు భూకబ్జాలు నకిలీ ఇంటి పట్టాలు తయారు చేసేవారి గతములో వారి ఆర్థిక పరిస్థితులు ఏమిటి ఇప్పుడు వారి ఆర్థిక స్థితిగతులపై ఆరా తీస్తున్నట్లు అధికారి తెలిపారు జాబితాలో ఉన్న వారి వివరాలతో పాటు వారి కుటుంబ కాగా జాబితాలో పేర్లతో సహా వచ్చి న వారి గుండెల్లో ఇప్పుడు రైళ్లు పరిగెడుతున్నాయి అధి కారు లు ఎటువంటి చర్యలు తీసుక ుంటారు ఏమోనని వణికి పోతున్నారు పైకి మాత్రం మేకపోతు గాంభీ ర్యం చూపుతున్నారు భూకబ్జాలు నకిలీ ఇంటి పట్టాల తయారీ వల్ల ఐదారు మంది వ్యక్తులు బెం గళూరులో హైదరాబాదులో అమరావతిలో పెద్ద ఎత్తున ఆస్తులు పోగు వేయడంతోపాటు షాపింగ్ మాల్ బహుళ అంతస్తుల భవనాలు భారీ ఎత్తున బంగారం వెండి సంపాదిం చుకున్న ట్లు సమాచారం జాబితాలో ఉన్నవారందరూ ప్రజల దృష్టిలో పెద్ద మనుషులు గా చలామణి అవుతుండడం గమనార్హం

# ఆపరేషన్ పరివర్తన 2 .0 కార్యక్రమం నెల రోజుల్లో మార్పు కనిపిస్తోంది

నంద్యాల - నంద్యాల జిల్లా కేంద్రంలో 2.0 ఒక నెల లో మార్పు కనిపిస్తోందని పబ్లిక్ అంటున్నారు. ఒక మాసము లోనే జిల్లా ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన రఘువీరారెడ్డి తన దైన శైలిలో నంద్యాల జిల్లా యందు అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపారని స్పష్టంగా అర్థం అవుతుంది. అసాంఘిక .కార్యకలాపాలపై 80/శాతం మార్పు కనిపిస్తోందని పలువురు మేధావులు విశ్లేషకులు భావిస్తున్నారు. గత మాసంలో 4 వతేదిన జిల్లా ఎస్పీ గా బాధ్యతలు చేపట్టారు. 4-4-2022 నుంచి 3-5-2022. నాటు సారా స్థావరాలపై దాడులు చేసి 292 కేసులు. 371 మంది అరెస్టు చేశారు. 20 వాహనాలను సీజ్ చేశారు. అలాగే ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నాటుసారా అమ్మేవారికి 55 చోట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని 15 మందని అరెస్టు చేశారు. అలాగే పదవ తరగతి పరీక్షలు ప్రశ్నాపత్రం లీకేజీ కారణంగా 21 ఉపాధ్యాయులను అరెస్టు చేసి జైలుకు పంపారు . క్రికెట్ బెట్టింగ్ నిర్వహించే వారిపై నిఘా ఉంచి నూనెపల్లె లాడ్జింగ్ పై దాడులు చేసి 11 మందిని అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో పోలీసును కూడా అరెస్టు చేసి సస్పెండ్ చేశారు. భూ కబ్జాదారులను గుర్తుంచి అటువంటి వారిపై కఠిన నిర్ణయాలు తీసుకున్నారు . ఎవరైనా సరే ఎంతటి వారైనా సరే అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటున్నారని పబ్లిక్ ఎస్పీ రఘువీరారెడ్డి ని మెచ్చుకోంటున్నారు. ప్రతి పోలీస్టేషన్ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు . ఇలాగే కొనసాగితే నంద్యాల జిల్లా వాసులు ప్రశాంతంగా జీవిస్తారని పలువురు అంటున్నారు .




# ఉపాధి హామీ పని దినాలు పెంచాలి

## సీఐటీయు

## నాయకుడు పి.బాలదేవ్ డిమాండ్

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు అరకులోయ మండలం చినలబడు పంచాయతీ తురాయిగూడా,కరాయిగూడ గ్రామాల్లో ఉపాధి హామీ పని ప్రదేశాల్లో సందర్శించి పరిశీలించినసిఐటియు కార్యదర్శి పి బాలదేవ్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పని చేస్తున్న కూలీలకు 200 రోజులు పని కల్పించి రోజు కూలీ 600 ఇవ్వాలని, కూలీలకు పని ప్రదేశంలో టెంట్లు, మంచి నీళు ,, మజ్జిగ ఇవ్వాలని, పనిచేసిన కూలీలకు 15రోజుల్లో కూలీ డబ్బులు చెల్లిస్తామని చట్టం ఉన్నప్పటికీ నెలలు గడుస్తున్నా చేసిన పనికి కూలీ డబ్బులు రావడంలేదని కూలీ డబ్బులు తక్షణమే చెల్లించాలని, కేంద్ర ప్రభుత్వం రెండు పూటలు పని చేయాలనే నిబంధన పెట్టడం అన్యాయమని, 257 రూపాయలు కూలి చెల్లిస్తామని చెబుతున్నప్పటికీ పూర్తిస్థాయిలో డబ్బులు అందడం లేదని, అటువంటిది రెండు పుటలు పనిచేయించి కూలీలకు అన్యాయం చేయడమేనని అందుకని రెండు పూటలా పని రద్దు చేయాలని, ఉపాధి హామీ పథకం బలోపేతం కోసం కేటాయింపులు పెంచాలని, కూలీలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, సిఐటియు నాయకుడు పొద్దు బాలదేవ్ డిమాండ్ చేశారు

# పోస్టర్ తోనే శభాష్ అనిపించిన తాప్సీ!

భారత మహిళా క్రికెట్ దిగ్గజం మిథాలీ రాజ్ బయోపిక్ 'శభాష్ మిథు' టైటిల్ తో వెండి తెరకెక్కుతోన్నసంగతి తెలిసిందే. మిథాలీరాజ్ పాత్రలో తాప్సీ నటిస్తుంది. ఈ ప్రాజెక్ట్ ప్రకటనతోనే సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాప్సీ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా భావించి చేస్తోంది. మహిళల్లో క్రీడలపట్ల అవేర్ నేస్ తీసుకొచ్చేందుకు తన వంతు ప్రయంత్నంగా ఈ చిత్రంలో నటించడం ఎంతో గర్వంగా ఫీలవుతూ నటిస్తున్నట్లు వెల్లించారు.తాజాగా ఈసినిమా రిలీజ్ తేదీని తాప్సీ రివీల్ చేసారు.'శభాష్ మిథు' జూలై 15న థియేటర్లలోకి రానుందని శుక్రవారం ప్రకటించింది. ఈ సందర్భంగా తాప్సీ కి సంబంధించిన కొత్త పోస్టర్ కూడా రివీల్ చేసారు. క్రికెట్ మైదానంలో తాప్సీ ఇండియా జెర్సీ..ప్యాడ్లు ధరించి బ్యాటింగ్ షాట్ ఫోజ్ లో కనిపిస్తున్నారు. బాల్యంలో మిథాలీ ట్రయినింగ్ లుక్ ని రివీల్ చేసారు."కలలు కంటూ వాటిని సాకారం చేసుకునేందుకు ప్రణాళిక ఉన్న అమ్మాయి కంటే శక్తివంతమైనది మరొకటి లేదు. ఈ 'జెంటిల్మెన్ గేమ్'లో బ్యాట్తో తన కలను వెంబడించిన అలాంటి ఒక అమ్మాయి కథ ఇది. 15 జూలై 2022న మీ ముందుకొస్తోంది'అంటూ తాప్సీ తన ట్విటర్ పోస్ట్లో పేర్కొంది.ఈ చిత్రానికి శ్రీజిత్ ముఖర్జీ ఈ మూవీకి దర్శకత్వం వహించగా... ప్రియా అవెన్ కథ అందించారు. మిథాలీ రాజ్ జీవితంలో ఎదురైన అనుభవాలు.. ఎదురుదెబ్బలు..సంతోష క్షణాల్ని కథలో హైలైట్ చేస్తున్నారు. ముఖ్యంగా ఎమోషన్ కి పెద్ద పీట వేస్తున్నట్లు తెలుస్తుంది.మిథాలీ రాజ్ 23 ఏళ్ల క్రికెట్ కెరీర్ ని కల్గి ఉంది. అంతర్జాతీయ మ్యాచులలో వరుసగా ఏడు హాఫ్ సెంచరీలు సాధించారు. నాలుగు వరల్డ్ కప్లలో భారతదేశానికి నాయకత్వం వహించారు. ఆమె జీవితంలో ఎంతో ఎమెషన్ ఉంది. అందుకే ఈ కథని వెండి తెరకెక్కి ఎక్కిస్తున్నారు. తాప్సీ కెరర్ విషయానికి వస్తే కోవిడ్ సమయంలో 'హసీన్ దిల్ రుబా'.. 'అన్నాబెల్లె సేతుపతి'.. 'రష్మీ రాకెట్'.. 'లూప్ లపేట' తదితర సినిమాలు ఓటీటీ రిలీజ్ అయ్యాయి. కానీ అవి అంచనాలు అందుకోలేదు. తాప్సీ చివరి థియేట్రికల్ రిలీజ్ చిత్రం 'తప్పడ్.' ఝుమ్మంది నాదం' సినిమాతో తెలుగులో ఎంట్రీ ఇచ్చిన తాప్సీ అటుపై కొన్ని సినిమాల్లో నటించి బావలవుడ్ల కి వెళ్లిపోయింది. అక్కడ మాత్రం కెరర్ ని జాగ్రత్తగా మలుచుకుంటుంది. కంటెట్ బేస్ట్ చిత్రాల్లో నటిస్తూ తనకంటూ ఓ ఇమేజ్ని క్రియేట్ చేసుకుంది.




# బేబమ్మ కొత్త కోరిక.. ఎప్పటికి తీరుతుందో..?

కృతి శెట్టి.. గత కొద్ది రోజుల నుంచీ టాలీవుడ్ లో మారుమోగిపోతున్న పేరు ఇది. కర్ణాటక రాష్ట్రంలోని మంగళూరులో జన్మించిన ఈ అందాల భామ.. ఇరవై ఏళ్లు నిండక ముందే 'ఉప్పెన' సినిమాతో హీరోయిన్ గా తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టింది. బుచ్చిబాబు సానా తెరకెక్కించిన ఈ చిత్రంలో మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ కు జోడీగా 'బేబమ్మ' పాత్రలో కృతి శెట్టి అదరగొట్టేసింది. నటన పరంగానే కాకుండా తనదైన క్యూట్నెస్ తో ప్రేక్షకులను మిస్మరైజ్ చేసింది.ఉప్పెన తర్వాత ఈమె నానితో చేసిన 'శ్యామ్ సింగరాయ్' నాగ చైతన్యతో చేసిన 'బంగార్రాజు' చిత్రాలు సైతం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్స్ గా నిలిచాయి. హ్యాట్రిక్ విజయాలు అందుకోవడంతో కృతి శెట్టి క్రేజ్ వేరె లెవల్ కి చేరింది. పైగా యూత్ లోనూ ఈ అమ్మడు భారీ ఫాలోయింగ్ ను సంపాదించుకుంటోంది.మొత్తానికి అనతి కాలంలోనే టాలీవుడ్ లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా మారిన కృతి శెట్టికి కోలీవుడ్ నుంచి కూడా ఆఫర్లు వస్తున్నాయి. దీంతో ఆమె డేట్స్ ఇప్పుడు హాట్ కేక్ అయిపోయాయి. చాలా మంది నిర్మాతలు కృతి డేట్స్ కోసం ఎదురు చూస్తున్నారు.ఇదిలా ఉంటే.. ఇటీవల కృతి శెట్టి ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. ఈ సందర్భంగా ఆమె ఓ కొత్త కోరికను అందరితోనూ షేర్ చేసుకుంది. ఇంతకీ కృతి శెట్టి కోరిక ఏంటంటే.. ఆమెకు రాకుమారి పాత్రలో నటించాలనుందట. కృతి శెట్టి మాట్లాడుతూ.. 'నాకు ఎప్పుడు ఒకేలాంటి పాత్రలు చేయడం ఇష్టం ఉండదు. ఇప్పటి వరకు నేని చేసిన పాత్రలన్నీ వేటికవి భిన్నమైనవి. అందుకే నేను ఇంత త్వరగా ప్రేక్షకులను రీచ్ అవ్వగలిగాను.ఇప్పుడు ఎప్పుడూ నా దగ్గరకు వచ్చే కథల్లో గత చిత్రాలను పోలినవి మూసగా అనిపించినవిగా ఉంటే చేయనని చెప్పేస్తా. నటిగా నన్ను నేను ప్రూవ్ చేసుకోవాలంటే.. సవాలు విసిరే పాత్రలనే ఎంచుకోవాలి. వాటి కోసమే ఎదురు చూస్తున్నా. అలాగే నాకు రాకుమారి పాత్రలో నటించాలనుంది. అది నా డ్రీమ్ రోల్. ఎప్పటికి తీరుతుందో చూడాలి' అంటూ చెప్పుకొచ్చింది.కాగా కృతి శెట్టి సినిమాల విషయానికి వస్తే.. సుధీర్ బాబుతో ఇంద్రగంటి మోహన కృష్ణ తెరకెక్కిస్తున్న 'ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి' ఎం.ఎస్.రాజశేఖర్ రెడ్డి దర్శకత్వంలో నితిన్ హీరోగా రూపొందుతున్న 'మాచర్ల నియోజవర్గం' చిత్రాల్లో నటిస్తోంది. అలాగే టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేనికు జోడీగా 'ది వారియర్' అనే ద్విభాషా చిత్రం చేస్తోంది. లింగుస్వామి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా జూలై 14న తెలుగు తమిళ భాషల్లో గ్రాండ్ గా విడుదల కానుంది.



# 'కేజీఎఫ్ 2'కు టఫ్ ఫైట్ ఇప్పుడే మొదలైందా?

కన్నడ రాకింగ్ స్టార్ యష్ నటించిన హైవోల్టేజ్ యాక్షన్ డ్రామా 'కేజీఎఫ్ 2' బాక్సాఫీస్ వద్ద తన డ్రీమ్ రన్ ను కొనసాగిస్తోంది. దాదాపు నాలుగేళ్ల క్రితం విడుదలైన 'కేజీఎఫ్ కు కొనసాగింపుగా విడుదలైన ఈ చిత్రం దేశ వ్యాప్తంగా విజయదుందుభి మోగిస్తూ రికార్డులని తిరగరాస్తోంది. టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన ఈ చిత్రం ఉత్తరాదిలోనూ స్వైర విహారం చేస్తూ కాసుల వర్షం కురిపిస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ మూవీ హవా మామూలుగా లేదు. రికార్డు స్థాయిలో వసూళ్లని రాబట్టింది.రెండు వారాలు భారీ స్థాయిలో ప్రభంజనం సృష్టించిన ఈ యాక్షన్ డ్రామా మూడవ వారంలో మాత్రం ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కాస్త స్లో అయినట్టుగా కనిపించింది. అయినా సరే ఎక్కడా కలెక్షన్ లు మాత్రం తగ్గడం లేదు. తెలంగాణలో అందులోనూ నైజాం ఏరియాలో ఈ మూవీ 40 కోట్ల షేర్ కి చేరువలో వుండటం విశేషంగా చెబుతున్నారు. ఓ డబ్బింగ్ సినిమా ఈ రేంజ్ లో నైజాం ఏరియాలో కలెక్ట్ చేయడం ఇదే తొలి సారి కావడంతో ఓ రికార్డుగా చెబుతున్నారు.ఈ మోన్స్టర్ ధాటికి ఎదరు రాలేక చాలా వరకు చిన్న చిత్రాలు ప్రకటించిన రిలీజ్ డేట్ లని మార్చేసి తమ సినిమాలను మేకర్స్ వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. అయితే వచ్చేనెల మాత్రం 'కేజీఎఫ్ 2'కు తెలుగు సినిమా నుంచి గట్టిపోటీ తప్పదనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈ శుక్రవారం విడుదలైన 'ఆచార్య' ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణలో మేజర్ థియేటర్లని ఆక్రమించేసింది. దీంతో 'కేజీఎఫ్ 2' థియేటర్లు చాలా వరకు తగ్గిపోయాయి.ఈ నేపథ్యంలో ఈ శుక్రవారం నుంచే రాఖీభాయ్ కి 'ఆచార్య' కారణంగా టఫ్ టైమ్ మొదలైంది. తెలుగు స్టార్స్ .. మెగాస్టార్ చిరంజీవి మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తొలిసారి కలిసి నటించిన చిత్రం కావడంతో 'ఆచార్య' .రాఖీ భాయ్ కి గట్టి పోటీనివ్వడం ఖాయం అని చెబుతున్నారు. టాక్ బ్లాక్ బస్టర్ అని తేలితే పరిస్థితి మరోలా వుండేది కానీ సినిమాకు డివైడ్ టాక్ రావడంతో కొంత వరకు 'కేజీఎఫ్ 2'కు వచ్చిన ఇబ్బందేమీ లేదని తేలిపోయింది.ఇదిలా వుంటే రాఖీభాయ్ రాంపేజ్ ఉత్తరాదితో పాటు తమిళనాడుచ కర్ణాటలో అదే స్థాయిలో కొనసాగుతూ రికార్డులు మోత మోగిస్తోంది. ఉత్తరాదిలో ఇప్పటికే హిందీ వెర్షన్ 300 కోట్ల మార్కుని దాటేయడంతో అక్కడ మరిన్ని రికార్డులు సృష్టించడం కాయం అని అంటున్నాయి ట్రేడ్ వర్గాలు. అంతే కాకుండా నార్త్ అమెరికాలో 'కేజీఎఫ్ 2' రెండు వారాలకే 6. 8 మిలియన్ సాధించిన సంచలనం సృష్టిస్తోంది. త్వరలోనే 7 మిలియన్ మార్క్ ని చేరడం ఖాయం అని అంటున్నారు.



# మైండ్ ఎక్కడ పెట్టి బౌలింగ్ చేస్తున్నావ్.. ముఖేష్‌పై కోపంతో ఊగిపోయిన ధోని



ఐపీఎల్-2022లో భాగంగా ఆదివారం సన్రైజర్స్ హైదరాబాద్తో జరిగిన మ్యాచ్లో సీఎస్కే కెప్టెన్ ఎంస్ ధోని తన ప్రశాంతతను కోల్పోయాడు. మ్యాచ్ అఖరి ఓవర్లో ముఖేష్ చౌదరిపై ధోని కోపంతో ఊగిపోయాడు. అఖరి ఓవర్లో ఎస్ఆర్హెచ్ విజయానికి 37 పరుగులు కావల్సిన నేపథ్యంలో ధోని ముఖేష్ చేతికి బంతికి అందించాడు. ముఖేష్ వేసిన అఖరి ఓవర్ తొలి రెండు బంతులకు సిక్స్, ఫోర్ పూరన్ బాదాడు.ఈ క్రమంలో వెంటనే ధోని ఫీల్డ్లో మార్పులు చేశాడు. పూరన్కు ఆఫ్సైడ్లో ధోని ఫీల్డ్ సెట్ చేశాడు. అయితే ముఖేష్ ఫీల్డ్కు భిన్నంగా లెగ్ సైడ్ బంతిని వేశాడు. అయితే వెంటనే అంపైర్ దాన్ని వైడ్గా ప్రకటించాడు. దీంతో అసహానికి గురైన ధోని.. ఆఫ్సైడ్లో ఫీల్డర్లను చూపిస్తూ కొంచెం ఆలోచించి బౌలింగ్ చేయు అని ముఖేష్కు సైగలు చేశాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారింది. ఇక ఈ మ్యాచ్లో ఎస్ఆర్హెచ్పై 13 పరుగుల తేడాతో సీఎస్కే విజయం సాధించింది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**